teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు ...
తెలుగు దిన పత్రిక

## ముస్లిం మైనారిటీలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం: సీఎం రేవంత్‌రెడ్డి

.. వివరాలు 2లో



ములుగు | సంపుటి : 02 | సంచిక : 332 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 16 మార్చి 2024 | పేజీలు : 08 | వెల ‘ 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

# ఢిల్లీ లిక్కర్ కుంభకోణం
# కవిత అరెస్ట్



### ఎమ్మెల్సీ కవితను అరెస్ట్ చేసిన ఈడీ అధికారులు
### లిక్కర్ స్కాం కేసులో తదుపరి విచారణకు ఢిల్లీకి తరలింపు
### కవిత అరెస్ట్‌కు నిరసనగా కార్యకర్తలు నినాదాలు చేస్తూ ఆందోళన వ్యక్తం

హైదరాబాద్, మార్చి 15 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను ఈడీ అధికారులు శుక్రవారం అదుపులోకి తీసుకోవడంతో ఆమె ఇంటి వద్ద ఉద్రిక్తత నెలకొంది. భారీగా బీఆర్ఎస్ పార్టీ అభిమానులు, మహిళలు కవిత ఇంటి వద్దకు చేరుకున్నారు. కవిత అరెస్ట్‌కు వ్యతిరేకంగా వారు నినాదాలు చేస్తూ ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో అక్కడ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కవిత ఇంటి దగ్గర కేంద్ర బలగాలు మోహరించాయి. లిక్కర్ స్కాం కేసులో కవితకు ఈడీ అరెస్ట్ వారెంట్ జారీ చేయడంపై ఆమె అభ్యంతరం వ్యక్తం చేశారు. ఏ ప్రాతిపదికన తనను అరెస్ట్

మిగతా 2 లో



## కవిత ఈడీ అరెస్ట్‌పై స్పందించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

### విచారణకు సహకరించనందునే ఈడీ ఇంటికెళ్లి అరెస్ట్ చేసింది
### ఈడీ అధికారులు వారి పని వారు చేసుకుపోతారు : ఈటెల రాజేందర్



హైదరాబాద్, మార్చి 15 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఈడీ అరెస్ట్ చేసింది. శుక్రవారం ఈడీ, ఐటీ అధికారులు సుదీర్ఘ సోదాల అనంతరం కవితకు అరెస్ట్ నోటీసులిచ్చిన ఈడీ అదుపులోనికి తీసుకుంది. అయితే ఈ విషయంపై కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈడీ విచారణకు కవిత సహకరించాలని సూచించారు. ఇన్నాళ్లు

మిగతా 2 లో



## మహాలక్ష్మీ పథకం
# మహా మోసం

### రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మహిళకి రూ.7500 బాకీ ఉంది
### రాష్ట్రంలో వంద రోజుల్లో పెళ్లిళ్లే కాలేదా.. తులం బంగారమేది
### మహాలక్ష్మీ పథకంపై తీవ్ర విమర్శలు గుప్పించిన మాజీ మంత్రి హరీష్ రావు

హైదరాబాద్, మార్చి 15 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో 18 ఏండ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.2500 ఇచ్చి మహాలక్ష్ములను చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు తమ మ్యానిఫెస్టోలో పెట్టిందని ఆయన గుర్తు చేశారు. శుక్రవారం మహాలక్ష్మీ పథకం మహా మోసంగా మారిందని విమర్శించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన హరీశ్‌రావు కాంగ్రెస్ వంద రోజుల పాలనలో చేసిన మోసాలను నిలదీశారు. ఇవాల్టికి కాంగ్రెస్ పాలన వచ్చి 100 రోజులు పూర్తయ్యింది అంటే మూడు నెలలు నిండి నాలుగు నెలలు నడుస్తున్నాయి. అంటే మూడు నెలలకు లెక్కేసుకున్నా ఈ రాష్ట్రంలో ప్రతి మహిళకు

మిగతా 2 లో

## ధరణిలో ఒకే మాడ్యూల్‌తో అన్ని సమస్యలకు పరిష్కారం

### త్వరలో తీసుకురానున్న తెలంగాణ ప్రభుత్వం




తీన్మార్ బ్యూరో, మార్చి 15 (తీన్మార్ న్యూస్): సమస్యలతో సతమతం అవుతున్న ధరణి పోర్టల్‌ని దారికి తెచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అన్నింటికి ఒకే మాడ్యూల్ తీసుకురావాలని యోచిస్తోంది. దీనిలో భాగంగా ఒకే మాడ్యూల్‌లో అన్ని సమస్యలకు పరిష్కారం ఉండాలని ప్లాన్ చేసింది. దీనికోసం సింగిల్ విండో తరహాలో దరఖాస్తుల స్వీకరణను ఏకీకృతం చేయాలని అధికారులు మార్పులు చేశారు. ధరణి పోర్టల్‌లో త్వరలో అన్ని రకాల సమస్యల పరిష్కారానికి ఒకే మాడ్యూల్

మిగతా 2 లో




# గద్దలతో డ్రోన్ దాడులకు చెక్

### శిక్షణ పొందిన గద్దలను టీమ్ లో చేర్చుకున్న తెలంగాణ పోలీస్ స్క్వాడ్
### ఈగల్ స్క్వాడ్ ను ఏర్పాటును ప్రకటించిన డీజీపీ రవి గుప్తా అలాకర్

భారత దేశంలోనే తొలిసారిగా తెలంగాణ పోలీసులు ప్రత్యేకంగా ఈగల్ స్క్వాడ్ ను ఏర్పాటు చేయనున్నారు. ప్రత్యేక శిక్షణ పొందిన రెండు గద్దలను తమ టీమ్ లో చేర్చుకున్నారు. వీటితో డ్రోన్ దాడులకు చెక్ పెట్టవచ్చని తెలంగాణ డీజీపీ రవి గుప్తా అలాకర్ పేర్కొన్నారు.

తెలంగాణ బ్యూరో, మార్చి 15 (తీన్మార్ న్యూస్): ఈమేరకు బుధవారం మొయినాబాద్ లోని ట్రైనింగ్ అకాడమీలో ఈ గద్దలను పరీక్షించి చూశారు. సీనియర్ ఐపీఎస్ అధికారులతో కలిసి ఈగల్ స్క్వాడ్ పనితీరును పరిశీలించారు. ఆకాశంలో ఎగురుతున్న డ్రోన్ ను గుర్తించిన వెంటనే గాల్లోకి

మిగతా 2 లో

## భువనగిరి ఎంపీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలి

### టికెట్ కోరిన అమరవీరుడు శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ
### బీఆర్ఎస్ పార్టీని టికెట్ అడిగాను ఇవ్వకపోతే ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తా : శంకరమ్మ



తెలంగాణ బ్యూరో, మార్చి 15 (తీన్మార్ న్యూస్): భువనగిరి ఎంపీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని తెలంగాణ అమర వీరుడు శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ కోరింది. బీఆర్ఎస్ పార్టీని టికెట్ అడిగానని కేసీఆర్ తనకు టికెట్

మిగతా 2 లో

## నేడు విడుదల కానున్న పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్

### మార్చి 16న విడుదల చేయనున్నట్లు ప్రకటించిన సీఈసీ




తీన్మార్ న్యూస్ డెస్క్, మార్చి 15 (తీన్మార్ న్యూస్): కేంద్ర ఎన్నికల సంఘం పార్లమెంట్ తో పాటు, ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ను శనివారం మార్చి 16న విడుదల చేయనున్నట్లు తెలిపింది. దీనిలో భాగంగా ఢిల్లీలోని కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన

మిగతా 2 లో



## కాంగ్రెస్ లో చేరనున్న వరంగల్ బీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీ..?

### సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన బీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీ పసునూరి
### బీఆర్ఎస్ పై తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు బహిర్గతమవుతున్న సంకేతాలు

.. వివరాలు 2లో

## రెండు పార్లమెంట్ స్థానాలను బీఎస్పీకి కేటాయించిన బీఆర్ఎస్

### నాగర్ కర్నూల్ బరిలో డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్
### హైదరాబాద్ బీఎస్పీ అభ్యర్థి ప్రకటన త్వరలో
### కాన్షీరామ్ జయంతి సభలో ఆర్ఎస్పీ కీలక ప్రకటన



నాగర్ కర్నూల్, మార్చి 15 (తీన్మార్ న్యూస్): నాగర్ కర్నూల్ పార్లమెంట్ నుంచి పోటీ చేయనున్నట్టు బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ స్వయంగా

మిగతా 2 లో

# ధరణిలో ఒకే మాడ్యూల్‌తో అన్ని సమస్యలకు పరిష్కారం

**మొదటి పేజీ తరువాయి**

తీసుకువచ్చేందుకు ప్రభుత్వం చర్యలను వేగవంతం చేసింది. ఇప్పుడున్న ఇబ్బడి ముబ్బడి మాడ్యూల్స్ బెడదను నివారించి సులభతరం చేయనుంది. ప్రస్తుతం 33కు పైగా మాడ్యూల్స్ రైతులకు తీవ్ర ఇబ్బందులుగా మారాయని ప్రభుత్వం గుర్తించింది. రానున్న కొత్త విధానంలో సరికొత్త తీరులో గ్రీవెన్స్‌లను ఆన్‌లైన్‌లో తీసుకునే చర్యలకు శ్రీకారం చుడుతోంది. యాజమాన్య హక్కుల కల్పనలో ధరణి పోర్టల్ కీలకంగా మారంది. అనేక తప్పుల కారణంగా 20లక్షల ఎకరాలకు చెందిన రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారు. ఇక మరో 2.45లక్షల మంది పెండింగ్ సమస్యలనుంచి ఉపశమనం పొందేందుకు వేచిచూస్తున్నారు. పోర్టల్‌లో ఉన్న సాంకేతిక సమస్యలలో ప్రధానంగా 33 రకాలకు పైగా మాడ్యూల్స్ అవసరం లేదనే నిర్ణయానికి వచ్చింది. అదేవిధంగా అధికారుల వికేంద్రీకరణ, ఆర్జీల పరిష్కారంలో పారదర్శకత, ఆర్జీల అప్‌లోడ్‌లో సులువైన విధానం దిశగా కసరత్తు చేస్తోంది.




**దరఖాస్తులకోసం రైతుల ఇబ్బందులు**

రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు ఇప్పుడు ఆప్షన్లు లేవు. వీటి పరిష్కారానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకునేందుకు అవస్థలు ఎదురవుతున్నాయి. తాజాగా అన్ని ఫిర్యాదుల ఆర్జీలను మీ సేవలో చేసేందుకు ధరణి పనిచేయడంలేదు. మాడ్యూల్స్ నిలిపివేశారు. కొత్తగా చట్టం లేదంటే మా భూమి వచ్చేంత వరకు ఈ తిప్పలు తప్పేలా లేవని చెబుతున్నారు. టీఎం 1నుంచి టీఎం 35 వరకు ఉన్న మాడ్యూల్స్‌లో ఎక్కువ భాగంగా సేవలకు సంబంధించినవేకాగా, కొన్ని మాత్రమే ఫిర్యాదులకు వీలుగా ఉన్నాయి. టీఎం 33 కింద అన్ని దరఖాస్తులను చేసుకోవచ్చన్న గత ప్రభుత్వ నిర్ణయం ఆచరణలోకి రాలేదు. దీంతో భారీగా తప్పు ఆర్జీలు నమోదయ్యాయి. వీటిని తాజాగా అధికారులు రిజెక్ట్ చేస్తున్నారు. మళ్లీ దరఖాస్తులు చేసుకుందామంటే ధరణిలో అవకాశం లేకుండా పోతోంది.

**వేరే భూములన్నీ వ్యవసాయ భూములుగానే**

పలు సమస్యలను తొలగించే ఆప్షన్ ధరణి పోర్టల్‌లో అందుబాటులో లేదు. గతంలో కొందరు వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా (నాలా) మార్పు చేసుకున్నారు. ఈ భూములకు నాలా ప్రొసీడింగ్స్ కూడా జారీ అయ్యాయి. కానీ కొన్నిచోట్ల అవి వ్యవసాయ భూములుగానే ఉన్నాయి. దీంతో సదరు రైతులు, సంస్థలు, పరిశ్రమలు తమ భూముల మారిడ్పి కోసం ధరణిలోని 33 మాడ్యూల్ కింద మిస్సింగ్ సర్వే నంబర్ల కేటగిరీలో దరఖాస్తు చేసుకుంటు-న్నారు. ఈ దరఖాస్తులను కలెక్టర్ లాగిన్‌లో పరిష్కరించిన తర్వాత కూడా అవి వ్యవసాయ భూములుగానే కనబడుతున్నాయి. కొన్ని భూములకు ఇచ్చిన జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ (ఏజీపీఏ)లు ధరణిలో ప్రాసెస్ కాలేదు. వీటిని ప్రాసెస్ చేసేందుకు పట్టాదారు బయోమెట్రిక్ వివరాలను ధరణి పోర్టల్ అడుగుతోంది.

**థర్డ్ పార్టీకి చాన్స్ ఇదే అసలు ప్రాబ్లమ్**

ధరణి పోర్టల్ ద్వారా భూ సంబంధిత సమస్యలను పరిష్కరించుకునేందుకు అసలు పట్టాదారుకు కాకుండా థర్డ్ పార్టీల్లు కూడా దరఖాస్తు చేస్తున్నారు. ఇలా ఒక సర్వే నంబర్‌లో థర్డ్ పార్టీలు (పట్టాదారుకు తెలియకుండా) దరఖాస్తు చేసుకుని ఉంటే అసలు పట్టాదారు లేదా ఆ సర్వే నంబర్‌లోని మరో పట్టాదారు దరఖాస్తు చేసుకునేందుకు ధరణి అనుమతించడం లేదు. ఇప్పటికే దరఖాస్తు పెండింగ్‌లో ఉందని చెబుతోంది. ఈ విషయంలో థర్డ్ పార్టీలను నియంత్రించే పద్ధతి తీసుకురావాలి. ధరణి పోర్టల్‌లో తాజా పహాణీలు అందుబాటు-లో లేవు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, తహశీల్దార్ల లాగిన్‌లలో కొత్త పహాణీలు అందుబాటు-లో ఉంచాలి.

**ఒకసారి తప్పు ఎంట్రీ అయితే సవరించుకునే చాన్స్ లేదు**

కొందరు రైతులు తమ భూములను తనఖా పెట్టి బ్యాంకుల నుంచి అప్పులు తెచ్చుకుంటున్నారు. అలాంటి మారిగ్టేజ్ భూములకు డూప్లికేట్ పాసు పుస్తకాలు తీసుకుని సేల్‌డీడ్‌లు చేసుకునే వెసులుబాటును తొలగించాలి. ధరణి పోర్టల్‌లో దరఖాస్తు చేసుకునే సమయంలో రైతులకు సంబంధించిన వివరాలను పొరపాటుగా నమోదు చేస్తే, దరఖాస్తు పూర్తయిన తర్వాత మళ్లీ ఆ వివరాలను సవరించుకునే అవకాశం లేదు. వారసత్వ హక్కులు (పౌతీ) కల్పించే క్రమంలో ఈ-పాసు పుస్తకాలు వస్తున్నాయి కానీ, అందుకు సంబంధించిన ప్రొసీడింగ్స్ ఇవ్వడం లేదు. బ్యాంకర్లు రుణాలిచ్చేందుకు పౌతీ ప్రొసీడింగ్స్ అడుగుతున్నారు.

**క్రయ విక్రయ లావాదేవీల సంగతేంటి**

ధరణి పోర్టల్‌లో ఆధునీకరించిన లేదా సవరించిన వివరాలు అందుబాటులో లేవు. సదరు రైతుకు సంబంధించిన అప్‌డేటెడ్ సమాచారం (సర్వే నంబర్, ఖాతా, విస్తీర్ణం లాంటి వివరాలు) అందుబాటులో ఉంచాలి. గతంలో ఆర్డీవోలు జారీ చేసిన నాలా ప్రొసీడింగ్స్‌ను అప్‌డేట్ చేసే ఆప్షన్ ఇవ్వాలి. గతంలో జారీ చేసిన 13-బి, 38ఈ సర్టిఫికెట్ల అప్‌డేషన్‌కు కూడా ఆప్షన్ తీసుకురావాలి. క్రయ విక్రయ లావాదేవీల కోసం బుక్ చేసిన స్లాట్‌లను అనివార్య పరిస్థితుల్లో రద్దువంటి చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఈ క్రమంలో అనేక మార్పులను తీసుకొచ్చేందుకు ప్రభుత్వం రెడీ అవుతోంది.

## ముస్లిం మైనారిటీలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం: సీఎం రేవంత్‌రెడ్డి

తెలంగాణ బ్యూరో, మార్చి 15 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ హయాంలో ముస్లిం మైనారిటీలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఎల్బీ స్టేడియంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం, క్రిస్టియన్ మైనారిటీల అభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్‌లు రద్దు చేయడం ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా వల్ల కాదు. రిజర్వేషన్లు అమలు జరిగేలా చూసే బాధ్యత మాది. మైనారిటీ స్కూళ్లకు భవనాల కోసం ప్రభుత్వం ఇప్పటికే నిధులు విడుదల చేసింది అని రేవంత్ తెలిపారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ అసదుద్దీన్, షబ్బీర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ లిక్కర్ కుంభకోణం.. కవిత అరెస్ట్

**మొదటి పేజీ తరువాయి**

చేస్తారని ఆమె ప్రశ్నించారు. సుప్రీంకోర్టులో కేసు విచారణ దశలో ఉందని మరోసారి అధికారుల దృష్టికి తెచ్చారు. అయితే ఇప్పటికే ఆమెను అదుపులోకి తీసుకున్న ఈడీ. ఆమెను నేరుగా ఢిల్లీకి తరలిస్తారని తెలుస్తోంది. మరోవైపు కవితను ఈడీ అధికారలు అదుపులోకి తీసుకోవడంతో ఆమె ఇంటి వద్దకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీష్ రావు చేరుకున్నారు. కానీ వారిని సీఆర్పీఎఫ్ జవాన్లు లోపలికి అనుమతించలేదు. దీంతో బయటే వారు ఉన్నారు.

## కవిత ఈడీ అరెస్ట్‌పై స్పందించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

**మొదటి పేజీ తరువాయి**

విచారణకు సహకరించకుండా కవిత తప్పించుకుని తిరిగారని అన్నారు. సహకరించలేదు కాబట్టే ఈడీనే ఆమె ఇంటికి వెళ్లి అరెస్ట్ చేసిందని తెలిపారు. కక్ష సాధింపు చర్యలకు దిగాల్సిన అవసరం బీజేపీకి లేదన్నారు. విచారణ సంస్థలు తమ పని తాము చేసుకుని పోతాయని కిషన్‌రెడ్డి అన్నారు. కవితపై కక్ష సాధింపులకు దిగాల్సిన అవసరం బీజేపీకి లేదని మాజీ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. ఈడీ విచారణకు ఆమె సహకరించాలని కోరారు. ఈడీ అధికారులు వారి పని వారు చేసుకుని పోతారని చెప్పారు. దేశంలో విచారణలు మెదటసారి జరగటం లేదన్నారు. ఈడీ దగ్గరున్న ఆధారాలను బట్టి విచారణలు జరుపుతారని ఈటల రాజేందర్ అన్నారు.

## నేడు విడుదల కానున్న పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్

**మొదటి పేజీ తరువాయి**

కార్యాలయం విజ్ఞాన్ భవన్‌లో మధ్యాహ్నం 3 గంటలకు విలేకరుల సమావేశంలో ఈ ప్రకటన చేయనున్నాట్లు సమాచారం. దీనిలో ముఖ్యంగా ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల పూర్తి స్థాయి షెడ్యూల్ ను విడుదల చేయనున్నారు. పార్లమెంట్ తో పాటు ఈ కింది రాష్ట్రాలకు ఎన్నికల తేదీలను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించనుంది. 5రాష్ట్రాల వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్ర ప్రదేశ్, ఒడిషా, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, జమ్ము కాశ్మీర్ (ఇది ఎన్నికల సంఘం నిర్ణయం ప్రకారం ఉంటుంది). అదే విధంగా తెలంగాణలో ఇటీవల కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో దీనికి కూడా ఉప ఎన్నికలకు షెడ్యూల్ వెలువడునున్నట్లు సమాచారం. ఇక మరోవైపు.. కేంద్ర ఎన్నికల సంఘంకు ఇద్దరు కొత్తగా బ్యూరోక్రాట్లను ఎంపిక చేశారు. రాబోయే లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఈ నియామకం చేసినట్లు సమాచారం. ఇప్పటికే ప్రధాన ఎన్నికల కమిషనల్ రాజీవ్ కుమార్ ఎన్నికలపై కసరత్తును ప్రారంభించారు. కేరళ నుంచి జ్ఞానేష్‌కుమార్, పంజాబ్ నుంచి సుఖ్‌బీర్ సింగ్ సంధు ఎన్నికల కమిషనర్‌లుగా ఎంపికయ్యారని కాంగ్రెస్ ఎంపీ అధిర్ రంజన్ చౌదరి తెలిపారు. ఇక.. కొత్తగా ఎంపికైన కమిషన్లు ఈరోజు కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఇక మరోవైపు ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయగానే, ఆయాప్రాంతాలలో ఎన్నికల కోడ్ అమలులో రానుంది.

## గద్దలతో డ్రోన్ దాడులకు చెక్

**మొదటి పేజీ తరువాయి**

లేచిన ఓ గద్ద.. డ్రోన్ ను కాలితో పట్టుకుని నేల మీదికి తీసుకువచ్చింది. కాగా, ఇలా శిక్షణ పొందిన గద్దలు దేశంలో మరే రాష్ట్రంలోనూ లేవని, నెదర్లాండ్స్ తర్వాత తెలంగాణలోనే ఈగల్ స్క్వాడ్ ఉందని డీజీపీ చెప్పారు. రాష్ట్ర పోలీసుల ప్రత్యేక బృందం ఈ గద్దలకు మూడేళ్లుగా శిక్షణ ఇస్తోందని డీజీపీ చెప్పుకొచ్చారు. వీఐపీ సందర్శనలు, బహిరంగ సభలు, సమావేశాల సమయంలో భద్రతా విధులకు ఈగల్ స్క్వాడ్ ను ఉపయోగించాలని నిర్ణయించినట్లు రవి గుప్తా పేర్కొన్నారు. అంతర్గత భద్రతా విభాగం ఈ ఈగల్ స్క్వాడ్ ను పర్యవేక్షిస్తుందని వివరించారు.

## భువనగిరి ఎంపీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలి



**మొదటి పేజీ తరువాయి**

ఇచ్చి గెలిపించాలని తెలిపింది. ఏ పార్టీ టికెట్ ఇవ్వకపోతే ఇండిపెండెంట్ గా పోటీ చేస్తాని చెప్పింది. అన్ని పార్టీలు తనపై అభ్యర్థులను ప్రకటించకుండా మద్దతు ఇవ్వాలని పేర్కొంది. ఇదే తెలంగాణ అమరవీరులకు ఇచ్చే గౌరవమన్నారు. ఈ సందర్భంగా గన్ పార్క్ అమరవీరుల స్తూపం దగ్గర శ్రీకాంతా చారి చిత్రపటానికి తల్లి శంకరమ్మ పూలమాల వేసి నివాళులార్పించింది. తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలు ఇచ్చిన అమరుల కుటుంబాలకు 10 ఏళ్లుగా న్యాయం జరగలేదని తన బిడ్డతో పాటు వెయ్యి మంది బిడ్డలు అమరులయ్యారని ఆవేదన వ్యక్తం చేసింది. ఆ కుటుంబాలకు ఇప్పటి వరకు చట్ట సభల్లో గాని, కనీసం నామినేటెడ్ పదవులు కూడా రాలేదని.. తెలంగాణ ఉద్యమంలో పనిచేయని వారు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలయ్యారని విమర్శించింది. ఇప్పటికైనా అన్ని రాజకీయ పార్టీలు అమరవీరుల కుటుంబాలను గుర్తించాలని కోరింది. రాష్ట్రం కోసం ప్రాణాలు త్యాగం చేసిన శ్రీకాంత చారి తల్లిగా ఎంపీ ఎన్నికల్లో అవకాశం ఇవ్వాలని అన్ని రాజకీయ పార్టీలను కోరుతున్నానని చెప్పింది శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ.

## రెండు పార్లమెంట్ స్థానాలను బీఎస్పీకి కేటాయించిన బీఆర్ఎస్

**మొదటి పేజీ తరువాయి**

ప్రకటించారు. శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎస్.ఎల్.ఎన్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన బీఎస్పీ వ్యవస్థాపకులు కాన్షిరామ్ 90వ జయంతి వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న బీఎస్పీ పోటీ చేసే స్థానాలపై కీలక ప్రకటన చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, బీఎస్పీ రాజ్యసభ ఎంపీ రాంజీ గౌతమ్ ల మధ్య జరిగిన చర్చలు ఫలించి, పొత్తులు ఖరారయ్యాయని తెలిపారు. బీఎస్పీ పోటీ చేసే స్థానాలపై స్పష్టత వచ్చిందని తెలిపిన ఆయన నాగర్ కర్నూల్, హైదరాబాద్ లోక్‌సభ స్థానాల్లో బీఎస్పీ అభ్యర్థులు పోటీ చేయబోతున్నట్లు ప్రకటించారు. త్వరలోనే హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థిని ప్రకటిస్తామని తెలిపారు. రాబోయే లోక్ సభ ఎన్నికల్లో బీఎస్పీ-బీఆర్ఎస్ కలిసి సమిష్టిగా గెలుపు దిశగా పనిచేయనున్నాయని తెలిపారు.రాష్ట్రంలో బీఎస్పీ, బీఆర్ఎస్ కలిసి పోటీ చేసే అవకాశం కల్పించిన పార్టీ జాతీయ అధ్యక్షురాలు కుమారి మాయావతితో చర్చించిన తర్వాతే కీలక ప్రకటన చేసినట్లు వివరించారు. పొత్తులకు సహకరించిన పార్టీ అధినేత్రి కుమారి మాయావతి, పార్టీ రాజ్యసభ ఎంపీ, కేంద్ర సమన్వయకర్త రాంజీ గౌతమ్ లతోపాటు తోడ్పాటునందించిన రాష్ట్ర కమిటీ సభ్యలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్‌లో చేరనున్న వరంగల్ బీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీ..?

హైదరాబాద్, మార్చి 15 (తీన్మార్ న్యూస్): వరంగల్ బీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్ కాంగ్రెస్లో చేరేందుకు సన్నద్ధమవుతున్నారు. వరంగల్ ఎంపీ టికెట్ విషయంలో కేసీఆర్ మాదిగలకు అన్యాయం చేశారని ఆరోపిస్తూ వస్తున్నారు. వరంగల్ ఎంపీ టికెట్ను సిట్టింగ్ ఎంపీగా ఉన్న పసునూరి దయాకర్కు కాకుండా కడియం శ్రీహరి కుమార్తె కావ్యకు కేసీఆర్ ప్రకటించారు. తీవ్ర అసంతృప్తితో ఉన్న దయాకర్ కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధమయ్యారు. రేవంత్ రెడ్డి, పసునూరి దయాకర్ కాలేజీలో కలసి చదువుకున్నారు. ఫైనార్ట్స్ కోర్సును ఒకే కాలేజీలో పూర్తి చేశారు. ఇద్దరూ ఒకే సారి లోక్సభలో ఎంపీగా పనిచేశారు. రేవంత్తో ఉన్న వ్యక్తిగత సాన్నిహిత్యం కూడా ఆయనకు కాంగ్రెస్ పార్టీలో చేరితే రాజకీయంగా ఉపయోగపడుతుందన్న ఆలోచనలతోనే కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధమైనట్లుగా తెలుస్తోంది. ఈ మేరకు మంత్రి కొండా సురేఖతో మంతనాల అనంతరం సచివాలయంలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి వద్దకు చేరుకున్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నట్లుగా ఆయన సంకేతాలు పంపినట్లు సమాచారం. కాంగ్రెస్ పార్టీలో చేరే నేతల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఉదయమే మాజీ మంత్రి దానం నాగేందర్ కాంగ్రెస్ ఇంచార్జ్ దీపాదాస్ మున్షి, సీఎం రేవంత్ సహా సీనియర్ కాంగ్రెస్ నేతలతో సమావేశమయ్యారు. ఈ ఫోటోలు వైరల్ అయ్యాయి. దానం నాగేందర్ సుదీర్ఘ కాలం కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఆయన హైదరాబాద్ మొత్తం చక్రం తిప్పారు. మంత్రిగా ఆయన ఏం చెబితే అది జరిగేది. తెలంగాణ ఉద్యమ సమయంలోనూ మంత్రిగా ఉన్నారు. రాష్ట్ర విభజన తర్వాత ఖైరతాబాద్ నుంచి కాంగ్రెస్ తరపున పోటీ చేసినా టీడీపీతో పొత్తులో భాగంగా పోటీ చేసిన బీజేపీ అభ్యర్థి చేతిలో ఓడిపోయారు తర్వాత బీఆర్ఎస్ లో చేరి.. 2018, 2023 ఎన్నికల్లో విజయం సాధించారు. గతంలో ఓ సారి కాంగ్రెసె టిక్కెట్ నిరాకరించడంతో టీడీపీలో చేరి పోటీ చేసి విజయం సాధించారు. తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో మళ్లీ టీడీపీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నట్లుగా కనిపిస్తోంది. చేవెళ్ల సిట్టింగ్ ఎంపీ రంజిత్ రెడ్డి కూడా కాంగ్రెస్ లో చేరనున్నారు. సీఎం రేవంత్ ఆయన ఇంటికి వెళ్లి పార్టీలోకి ఆహ్వానిస్తారన్న ప్రచారం జరుగుతోంది.

## మరోసారి వాయిదా పడ్డ కవిత పిటిషన్‌పై విచారణ

**మార్చి 19న విచారన ఉండనున్నట్లు వెల్లడించిన సుప్రీంకోర్టు**




తెలంగాణ బ్యూరో, మార్చి 15 (తీన్మార్ న్యూస్): ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ జారీ చేసిన నోటీసులను సవాల్ చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ మరోసారి వాయిదా పడింది. మార్చి 19న విచారిస్తామని శుక్రవారం సుప్రీంకోర్టు చెప్పింది. లిక్కర్ స్కామ్ కేసులో తనకు ఎన్ ఫోర్స్ మెంట్ సమన్లు ఇవ్వడాన్ని కవిత సుప్రీంకోర్టులో గతేడాది సవాల్ చేశారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే పలు దఫాలుగా వాయిదా పడిన విచారణ తాజాగా మరోసారి వాయిదా పడింది. కాగా లిక్కర్ స్కామ్ కేసులో విచారణకు హాజరుకావాలని ఈడీ, సీబీఐ నుంచి కవిత నోటీసులు అందుకున్నాయి. తన పిటిషన్ సుప్రీంకోర్టులో పెండింగ్ లో ఉన్నందున విచారణకు రాలేనని దర్యాప్తు సంస్థలకు కవిత సమాచారం ఇచ్చారు. అయితే ఈ కేసులో అనుమానితురాలిగా ఉన్న కవిత పేరును నిందితురాలిగా పేర్కొంటూ సీబీఐ ఆమెకు ఇటీవల నోటీసులు జారీ చేసింది. సీఆర్పీసీ 41 ఏ కింత విచారణకు హాజరుకావాల్సిందిగా నోటీసులు ఇచ్చింది. అయితే ఈ నోటీసులపై ఆమె విచారణకు హాజరుకాలేదు. దీంతో కవిత సీబీఐ, ఈడీ ముందు మళ్లీ హాజరుకావాలా లేదా అన విషయంలో తాను దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టు తీసుకునే నిర్ణయం కీలకంగా మారనుంది.

## మహాలక్ష్మీ పథకం మహా మోసం

**మొదటి పేజీ తరువాయి**

కాంగ్రెస్ ప్రభుత్వం రూ.7500 బకాయి పడింది అని హరీశ్‌రావు అన్నారు. బకాయి పడ్డ 7500 రూపాయలను మా అక్కాచెల్లెళ్లకు చెల్లించిన తర్వాతనే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడగాలని మండిపడ్డారు. ఏ మొహం పెట్టుకుని ఓటు అడుగుతారని ప్రశ్నించారు. ఈ రాష్ట్రంలో 90 లక్షల మంది తెల్ల రేషన్ కార్డుదారులు ఉన్నారని కనీసం వారికి ఇచ్చినా కూడా దాదాపు ఈ మూడు నెలల్లో 7500 కోట్లు మహిళలకు చేరేవని అన్నారు. అంటే ఈ రాష్ట్రంలో అక్కాచెల్లెళ్లకు రూ.7500 కోట్లు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని తెలిపారు.మహిళలను మోసం చేసింది కాకుండా ఏ మొహం పెట్టుకుని మహిళా సదస్సు పెట్టారని కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు మండిపడ్డారు. మిమ్మల్ని బిందెలు పట్టుకుని మళ్లీ రోడ్ల మీదకు తెచ్చినం మీకు 2500 ఇవ్వకుండా మోసం చేసినం అని మహిళా సదస్సు పెట్టారా.. అని ప్రశ్నించారు. ఈ రాష్ట్ర మహిళలకు కాంగ్రెస్ పార్టీ తీవ్ర అన్యాయం చేసిందని ధ్వజమెత్తారు. మహిళలకు రూ.2500 ఇస్తామని మ్యానిఫెస్టోలో మొదటి హామీగానే పేర్కొన్నారని దీనిపై బాండ్ పేపర్ కూడా రాసిచ్చారని గుర్తు చేశారు. బాండ్ పేపర్ మీద రాసివ్వడం అంటే ఒక నమ్మకం కల్పించడమని తెలిపారు. కానీ బాండ్ పేపర్ మీద రాసిచ్చి ఓట్లు వేయించుకుని మోసం చేస్తే ఇది చీటింగ్ కాదా అని అన్నారు. మీపై ఎందుకు చీటింగ్ కేసు నమోదు చేయవద్దని ప్రశ్నించారు. ప్రతి మహిళకు ఈనాడు కాంగ్రెస్ పార్టీ 7500 బాకీ పడిందని పునరుద్ఘాటించారు. కల్యాణలక్ష్మీతో తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఈ వంద రోజుల్లో పెళ్లిళ్లే కాలేదా అని ప్రశ్నించారు. అక్కాచెల్లెళ్లకు సెంటిమెంట్‌గా చెప్పారు కదా, తులం బంగారం ఏమైందని నిలదీశారు. ఈ వంద రోజుల్లో లక్షల పెళ్లిళ్లు అయ్యాయని.. ఆ లక్షల మందికి తులం బంగారం కచ్చితంగా చెల్లించాల్సిందేనని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజు నుంచి మహిళలకు తులం బంగారం ఇవ్వాల్సిందేనని అన్నారు. ఇవ్వకపోతే ఈ రాష్ట్ర ప్రజలను, ముఖ్యంగా ఆడబిడ్డలను మోసం చేసినట్టే అని పేర్కొన్నారు.

## టిఎస్ నుండి టిజీగా మారిన సిఎం రేవంత్ రెడ్డి కాన్వాయ్ నెంబర్ ప్లేట్



తీన్మార్ బ్యూరో, మార్చి 15 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో శుక్రవారం నుంచి వాహననాల నెంబర్ ప్లేట్లను టీజీ పేరుతో రిజిస్ట్రేషన్ చేయడం అమల్లోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి కాన్వాయ్ కి సైతం అధికారులు నెంబర్ ప్లేట్లను మార్చారు. సెక్రటేరియట్ లో ముఖ్యమంత్రి వెహికిల్స్ కు టీఎస్ పేరుతో ఉన్న నెంబర్ ప్లేట్లను సెక్యూరిటీ సిబ్బంది తొలగించి వాటి స్థానంలో టీజీ పేరుతో ఉన్న నెంబర్ ప్లేట్లను బిగించారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు, మనోభావాలకు భిన్నంగా టీఎస్ పేరుతో వాహనాల రిజిస్ట్రేషన్లకు శ్రీకారం చుట్టిందనే కారణంతో కాంగ్రెస్ ప్రభుత్వం టీఎస్ స్థానంలో టీజీ మార్చివేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు కేంద్రం నుంచి గెజిట్ నోటిఫికేషన్ నెంబర్లు రానున్నాయి. అయితే టీజీ సీరీస్ కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకునే వాహనాలకు మాత్రమే తప్పనిసరి చేయగా పాత వాహనాలకు మాత్రం పాత నెంబర్లే కొనసాగనున్నాయి.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# మత్స్యరంగాన్ని బలోపేతం చేయాలి!

గడచిన పది సంవత్సరాల టిఆర్ఎస్/ బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ పాలనా కాలంలో తెలంగాణ మత్స్యరంగం గతం లో ఎన్నడూ లేని విధంగా పురోభివృద్ధిలో ప్రయాణించడం ప్రారంభించింది. అప్పటి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చొరవ అమలు జరిపిన పథకాలు ఇందుకు ఎంతో దోహదం చేశాయి. ముఖ్యంగా 2016 నుండి గడచిన 8 సంవత్సరాలుగా దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణలో మాత్రమే అమలు జరుపుతున్న ఉచిత చేప పిల్లల పంపిణీ పథకం ఈ రంగం అభివృద్ధి పట్ల మత్స్యకారుల్లో విశ్వాసాన్ని కలుగజేసింది. ఇదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చొరవతో జాతీయ సహకార ఆర్థిక సంస్థ (ఎన్సిడిసి) సహకారంతో సమీకరించిన వెయ్యి కోట్ల రూపాయల భారీ రుణ సదుపాయం గతం లో విస్మరణకు, తీవ్ర నిర్లక్ష్యానికి గురైన తెలంగాణ మత్స్య రంగం సత్వర అభివృద్ధికి ఆస్కారం కల్పించింది. ఈ నిధుల తో 'సమీకృత మత్స్య అభివృద్ధి పథకం' అమలు చేయడం ద్వారా మత్స్య సహకార సంఘాలలోని సభ్యుల్లో ఆత్మవిశ్వాసాన్ని కలుగజేసింది. అప్పటి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ మత్స్యరంగం అభివృద్ధికి అవసరమైన మరికొన్ని చర్యలను కూడా తీసుకున్నది. ఇందులో భాగంగా మత్స్య సహకార సంఘాల ఏర్పాటు, ఆ సంఘాలలో సభ్యత్వానికి సంబంధించిన నిబంధనలను సరళీకృతం చేసింది. గ్రామ పంచాయితీ చెరువులను వేలం వేసే విధానాన్ని రద్దు పరచి ఆ చెరువులపై హక్కులను మత్స్యశాఖకు బదిలీ చేయడం ద్వారా స్థానిక మత్స్య సహకార సంఘాలకు ఆ చెరువులలో చేపలను పెంచుకునే సదుపాయం కల్పించింది. మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పూడికలు తీయడంతో నీటి నిలువ సామర్థ్యం పెరిగింది. కాళేశ్వరం ప్రాజెక్టు, దానికి అనుబంధంగా నిర్మించిన జలాశయాల నుండి నీటిని ఎత్తిపోసి చెరువులను నింపడం చేపల పెంపకానికి మరింత దోహదం చేసింది. గతంలో సంవత్సరంలో కేవలం వేసవి కాలంలో మాత్రమే చేపల వేటను కొనసాగించిన సాంప్రదాయం నుండి ఏడాది పొడవునా చేపలు పట్టుకోడానికి మత్స్యకారులకు సౌకర్యం సమకూరింది. పర్యవసానంగా మత్స్యకారుల ఆదాయాలు పెరిగి తెలంగాణ మత్స్యరంగం మీద మత్స్యకార కులాలకు సంబంధించిన కుటుంబాలలో కొత్త ఆశలు చిగురించాయి. తెలంగాణ మత్స్యరంగం యువతకు ఒక ఉపాధి వనరుగా రూపాంతరం చెందింది. ఫలితంగా స్థానిక మత్స్య సహకార సంఘాలలో సభ్యత్వానికి పోటీ పెరిగింది. ఫిషరీస్ సొసైటీలో సభ్యత్వం కలిగి ఉండడం సామాజికంగా ఒక గౌరవప్రదమైన స్థాయిగా మారింది. అయితే ఈ రంగం అభివృద్ధికి మౌలిక వనరులను సమకూర్చడం మత్స్యకారుల్లో విశ్వాసాన్ని నింపడం తదితర పరిమితమైన అంశాలపై మాత్రమే అప్పటి రాష్ట్ర ప్రభుత్వం దృష్టి నిలపడం వల్ల ఈ రంగాన్ని ప్రభావితం చేసే దీర్ఘకాలిక సమస్యలు ఆటంకాలుగా పరిణమించాయి. ముఖ్యంగా మత్స్య రంగాన్ని బలోపేతం చేయడానికి ప్రాణవాయువుగా ఉపయోగపడే ప్రాథమిక మత్స్య సహకార సంఘాలను బలోపేతం చేయడంలో గత ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణులను ప్రదర్శించిందని అపవాదులు మూటగట్టుకున్నది. ప్రాథమిక సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించడం పరిపాలన సౌలభ్యం కోసం నూతనంగా ఏర్పాటు చేసుకున్న 33 జిల్లాలకు జిల్లా మత్స్య సహకార సంఘాలను నిర్మాణం చేయడం రాష్ట్రస్థాయిలో తెలంగాణ రాష్ట్ర మత్స్య సహకార సంఘాల సమాఖ్యను ఫిషరీస్ ఫెడరేషన్ ఏర్పాటు చేయడం లాంటి నిర్మాణపరమైన అంశాల విషయంలో గత ప్రభుత్వం బుద్ధిపూర్వకంగానే నిర్లక్ష్యాన్ని ప్రదర్శించింది. గడచిన 9 సంవత్సరాల టిఆర్ఎస్ పార్టీ పాలనా కాలంలో ఇందుకు సంబంధించిన ఎలాంటి ప్రయత్నాలు జరగలేదు. ఉమ్మడి పాలమూరు జిల్లా నుండి పలు మత్స్య సహకార సంఘాల నాయకులు రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించిన తర్వాత మాత్రమే తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు కొత్తగా ఏర్పడిన జిల్లాలలో 'జిల్లా మత్స్య సహకార సంఘాల' ఏర్పాటు, ఎన్నికలకు సంబంధించిన ప్రక్రియను గత ప్రభుత్వం ప్రారంభించింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత తొలి ముఖ్యమంత్రిగా కెసిఆర్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం జరిగిన మొదటి అసెంబ్లీ సమావేశాల సందర్భంలోనే ఆయన మత్స్యరంగం భవిష్యత్తు మీద సుదీర్ఘంగా అసెంబ్లీ వేదిక మీద ప్రసంగించారు. కానీ ఆయన చెప్పినట్లుగా మత్స్య శాఖను ప్రక్షాళన చేసి బలోపేతం చేసే పని ఇంత వరకు కనీసం ప్రారంభం కూడా కాలేదు. చేపల మార్కెటింగ్‌లోను, చెరువుల నిర్వహణలోనూ దళారుల పాత్రను సమూలంగా నిర్మూలిస్తామని స్వయంగా ముఖ్యమంత్రి అసెంబ్లీలో ఇచ్చిన వాగ్దానం కూడా ఇంతవరకు నెరవేరలేదు. తెలంగాణ మత్స్యరంగం సర్వతో ముఖాభివృద్ధికి 'ఫిషరీస్ కార్పొరేషన్'ను ఏర్పాటు చేసి ప్రపంచ వ్యాప్తంగా విస్తరిస్తున్న ఆధునిక విధానాలను ఆక్వా కల్చర్ రంగంలో అమలులోకి తెస్తామని కెసిఆర్ ఇచ్చిన వాగ్దానం కూడా పదేళ్లు కావస్తున్న అమలుజరగలేదు. ముఖ్యమంత్రి మానస పుత్రికగా టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా అమలు జరిపిన ఉచిత చేప పిల్లల పంపిణీ పథకంలోను, రూ. 1000 కోట్ల భారీ నిధులతో అమలు జరిపిన 'సమీకృత మత్స్య అభివృద్ధి పథకం' అమలులోను వెలుగులోకి వచ్చిన ఆరోపణలు, విమర్శలను గత ప్రభుత్వం కనీసం పట్టించుకున్న పాపాన పోలేదు. ఫలితంగా ఉచిత చేప పిల్లల పంపిణీలో కాంట్రాక్టర్ల చేతివాటం, చెరువుల నిర్వహణలోనూ చేపల మార్కెటింగ్‌లోను మధ్య దళారుల గుత్తాధిపత్యం నిర్నిరోధంగా కొనసాగుతున్నది. ముఖ్యంగా పీకలలోతు దాకా అవినీతిలో కూరుకు పోయిన మత్స్య శాఖ అధికార వర్గంలో పైనుండి క్రింది స్థాయి వరకు సమూల ప్రక్షాళన నిర్వహించడం అత్యవసరం. కొత్తగా ఏర్పడిన 23 జిల్లాలకు జిల్లా మత్స్య సహకార సంఘాలను ఏర్పాటు చేసే ప్రక్రియ ఇప్పటికే కొంత వరకు పూర్తయింది. సహకార సంఘాల' ను రాష్ట్రస్థాయిలో 'మత్స్య సహకార సంఘాల సమాఖ్య' ను ఏర్పాటు చేసుకోవాలి. మత్స్య సహకార సంఘాల నిర్వహణలో మత్స్యశాఖ ప్రమేయాన్ని పూర్తిస్థాయిలో తగ్గించి గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు మత్స్య సహకార సంఘాలన్నీ సహకార చట్టం స్ఫూర్తితో, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి.

# నారాయణపేట జిల్లాలో మూడు ఉచిత శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలి



నారాయణ్ పేట జిల్లా ప్రతినిధి, మార్చి 15(తీన్మార్ న్యూస్): పాలమూరు పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి రుద్ర సంద్రం రామలింగం డిమాండ్ చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నారాయణ పేట జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో మక్తల్ నారాయణపేట్ కొడంగల్ లో మూడు డిఎస్సి, టెట్ పరీక్ష ఉచిత శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు నారాయణపేట జిల్లా వెనుకబడ్డ ప్రాంతంలో అనేకమంది విద్యార్థులు హైదరాబాద్ కు వెళ్లి కోచింగ్ సెంటర్లు డబ్బులు కట్టి చదివే పరిస్థితిలో లేనందున గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి నారాయణపేట జిల్లాలో ఈ మూడు నియోజకవర్గాల్లో బిఈడి మరియు టెట్ అభ్యర్థులకు డీఎస్సీ కోసం ఉచిత శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఆయన కోరారు. నారాయణపేట జిల్లాలోని ఉన్న నిరుద్యోగులు అందరి కూడా యొక్క ఉచిత శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తే బాగుంటుందని పేద విద్యార్థుల తల్లిదండ్రులకు మేలు చేసిన వారవుతారని రామలింగం అన్నారు రేవంత్ రెడ్డి ప్రభుత్వం నారాయణపేట జిల్లా పై విద్య వైద్యం పరిశ్రమలపై ప్రత్యేక దృష్టి పెట్టి ఈ ఉమ్మడి పాలమూరు జిల్లాలోని అన్ని నియోజకవర్గ కేంద్రాలకు అత్యధిక నిధులు కేటాయించి ఈ ప్రాంతం సస్యశ్యామలం చేయాల్సిందిగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సింహా, వెంకటేష్, తదితరులు ఉన్నారు.

# మన్నెవర్ కాన్సిరంకు ఘన నివాళి



నారాయణ్ పేట జిల్లా ప్రతినిధి, మార్చి 15(తీన్మార్ న్యూస్): బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు మక్తల్ నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో మన్నెవర్ కాన్సీరామ్ 90వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భం గా బండారి చంద్రశేఖర్ మాట్లాడుతూ కాన్సిరాం 1934 మార్చ్15న kaanpuurnlo పుత్యారాన్నారు. కాన్సిరాం రక్షణ శాఖలో పనిచేశారు. ఏప్రిల్ 14 అంబేద్కర్ పుట్టినరోజున సెలవు దినంగా రద్దు చేయడాన్ని నిరసిస్తూ ఉద్యోగానికి రాజీనామా చేశారు. బిజెపి ఆధ్వర్యంలో కేంద్రం చేపట్టిన రాజ్యాంగ సమీక్షను తీవ్రంగా వ్యతిరేకించారు. రాజ్యాంగ రక్షణకు తోడ్పడ్డారు. 6 డిసెంబర్ 1978లో అంబేద్కర్ వర్ధంతి రోజున బామ్ సేఫ్ ను ప్రారంభించారు. అట్టడుగు వర్గాలను సమీకరించి డిసెంబర్ 6 1981 న డిఎస్4 (దళిత సోషిత్ సమాజ్ సంఘర్షణ సమితి) స్థాపించారు. ఓట్ హమారా సీట్ తుమారా నహి చలెగా నహి చలెగా అనే నినాదంతో ముందుకు సాగారు. అంబేద్కర్ పుట్టినరోజు 14 ఏప్రిల్ 1984 బహుజన్ సమాజ్ పార్టీని స్థాపించారు. బెహన్ కుమారి మాయావతి నాలుగు సార్లు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిని చేయగలిగారు. కాన్సిరాం అడుగుజాడల్లో అభినవ కాన్సిరాం డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాజ్యాధికారమే లక్ష్యంగా పార్లమెంట్ ఎన్నికల్లో పొత్తుతో ముందుకు సాగుతున్నారు. కాబట్టి ప్రజలందరూ ఆర్ఎస్పి ఆదరించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంఛార్జి అర్జున్ రాజ్ జిల్లా మైనారిటీ కన్వీనర్ మహమ్మద్ అమీర్, అసెంబ్లీ నాయకులు దేవర కృష్ణయ్య ముదిరాజ్, మండల అధ్యక్షులు పరుశు రాం, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# జాన్ పహాడ్ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్లు పంపిణీ

**– పాలకవీడు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వెచ్చ సందీప్ కుమార్**



పాలకవీడు, మార్చి 15(తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా, పాలకీడు మండలం, జాన్ పహాడ్ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వెచ్చ సందీప్ కుమార్ పదో తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థినీ విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, పెన్నులు, జామెంట్రీ బాక్స్ లు అందజేశారు.

ఈ సందర్భంగా వెచ్చ సందీప్ కుమార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పేదరికాన్ని అధిగమించి విద్యలో రాణించినప్పుడే భవిష్యత్ ఉజ్వలమవుతుందన్నారు. అర్దిక ఇబ్బందులు కారణంగా ఏ విద్యార్థి విద్య కు దూరం కాకూడదన్నారు. అలాంటి విద్యార్థులకు నా సహాయం ఎప్పుడూ ఉంటుందని అన్నారు. మొదటి ర్యాంక్ సాధించిన విద్యార్థిని విద్యార్థులకు పదివేల రూపాయలు నగదుగా అందిస్తానని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఎంపీటీసీ విజయ వెంకటి, పాలక వీడు ఎస్టి సెల్ అధ్యక్షుడు భూక్య నాగరాజు, బానావత్ మోతిలాల్, భూక్య రవి, మోహిన్, జహంగీర్, విద్యా కమిటీ చైర్మన్ షేక్ బాబు, ఇటుకల రాము, షేక్ నజీర్, జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు వి. శ్రీరాంరెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టియు పాలకవీడు మండల నూతన కార్యవర్గం ఎన్నిక

**– అధ్యక్షులుగా జెనిగే వీర నాగరాజు**
**– ప్రధాన కార్యదర్శిగా దొంతగాని ఉపేందర్**



పాలకవీడు, మార్చి 15(తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం లో ఎస్టియు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఓరుగంటి నాగేశ్వరరావు బంధం వెంకటేశ్వర్లు, ఎస్ టి యు రాష్ట్ర మహిళా కో కన్వీనర్ ఎం వెంకటరమణ, సురగాని లింగయ్య పాల్గొన్నారు. ఆ తదనంతరము పాలకవీడు మండల ఎస్ టి యు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జెనిగే వీర నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా దొంతగాని ఉపేందర్, గౌరవాధ్యక్షులుగా బత్తిని పాపారావు, ఆర్థిక కార్యదర్శిగా కొండ ఎర్రయ్య, మహిళా కార్యదర్శిగా పిల్లుట్ల రేణుక, మహిళా ఉపాధ్యక్షురాలుగా పల్లపాటి అపర్ణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆ తదనంతరము జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కాక ముందే పెండింగ్లో ఉన్న డిఏ లను విడుదల చేయాలని, పిఆర్సి బకాయిలను, పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని, ప్రమోషన్ల కు టెట్ కంపల్సరీ అనే నిబంధనను తొలగించి బదిలీలు ప్రమోషన్లను వేసవి సెలవుల్లో చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కల్మెట్ తండాలో మెడికల్ క్యాంపు ఏర్పాటు





**– గిరిజన శక్తి రాష్ట్ర నాయకుడు కేళవత్ మధు నాయక్**

పాలకవీడు, మార్చి 15(తీన్మార్ న్యూస్): జాన్ పహాడ్ దర్గా గ్రామ పంచాయతీ కల్మెట్ తండాలో విష జ్వరాలు వస్తున్నాయని గిరిజన శక్తి రాష్ట్ర నాయకుడు కేళవత్ మధు నాయక్ వైద్య అధికారుల తెలపడంతో వారి కోరిక మేరకు ఉమ్మడి మండల వైద్యాధికారి నాగిని ఆధ్వర్యంలో కల్మెట్ తండాలో రెండవ రోజు మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి నాగిని మాట్లాడుతూ 130 మంది ని చూడడం అదేవిధంగా 60 మందికి రక్త పరీక్షలు బీపీ షుగర్ నిర్వహించామని రక్త పరీక్షలకు సూర్యాపేట పంపించామని ప్రతి ఒక్కరు శుభ్రత పాటించాలని అన్నారు వైద్యుల బృందం రచ్చన్, శిరీష, క్రాంతి, ఆశా వర్కర్స్, ధనలక్ష్మి, మహ లక్ష్మి, మోతీ, నాగమణి, వినీజ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శంకర్ గౌడ్ వివాహా వార్షికోత్సవ వేడుకలు

జవహర్ నగర్, మార్చి 15(తీన్మార్ న్యూస్): మాజీ సర్పంచ్ కారింగుల జ్యోతి శంకర్ గౌడ్ వివాహా వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ మేరకు శుక్రవారం శంకర్ గౌడ్ ఫామ్ హౌజ్లో జవహర్నగర్ కార్పొరేషన్కు చెందిన అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ తోటకూర జంగయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్ నాయకులు అనిల్ కుమార్ ముదిరాజ్, అశోక్ గుప్తా , దయాకరాచారి, సదానందం, ఈగ రాజు ముదిరాజ్, వినయ్ కుమార్, లక్ష్మణ్, ఐలయ్య, యాకచారి, వినయ్, యాదగిరి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాన్షీరాం జయంతి వేడుకలు



టేక్మాల్, మార్చి 15(తీన్మార్ న్యూస్): మెదక్ జిల్లా, టేక్మాల్ మండల కేంద్రంలో మాన్యవార్ కాన్షీరామ్ 90 వ జయంతి వేడుకలు శుక్రవారం ఆదర్శ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదర్శ యువజన సంఘం అధ్యక్షుడు ఎర్రోళ్ల శేషు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ కాన్షీరామ్ బహుజనుల హక్కుల కోసం ఉద్యోగాన్ని సైతం లెక్కచేయకుండా ఉద్యమించారు. మరియు కుల రాజకీయ నిర్మూలన కు శ్రీకారం చుట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం ముఖ్య సలహాదారులు రామని సంజీవులు, బొబ్బిలి సుధాకర్, చింత శివ, సభ్యులు శ్రవణ్, అజయ్, శివ, కుమార్, సతీష్, మరియు తదితర యువకులు పాల్గొన్నారు.

# తక్షణమే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించాలి



**– రైల్వే గేటు సమస్యలపై వినతి పత్రం**
**– దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూధన్ రెడ్డి**

దేవరకద్ర ప్రతినిధి, మర్చి 15(తీన్మార్ న్యూస్): హైదరాబాద్ రైల్వే నిలయం లో సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ని కలసి దేవరకద్రలో రైల్వే గేట్ ఉండటం వల్ల అండర్ పాస్ బ్రిడ్జి లేక వ్యాపారస్తులు, విద్యార్థులు, స్థానిక ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారని వ్యాపారాలు మూత పడే పరిస్థితి నెలకొందని, తక్షణమే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించాలని విజ్ఞప్తి చేస్తూ దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూధన్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ స్పందించి సమస్య పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



జుక్కల్: మండలంలోని పలు గ్రామాలలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావ్ చేతుల మీదుగా అభివృద్ధి పనులను ప్రారంబించడం జర్గింది.

ఈ సంధర్భంగా శుక్రవారం మైబాపూర్ గ్రామములో అంగన్వాడీ భవనం ,గ్రామ పంచాయతి భవనం , మురికి కాలువల నిర్మాణం కోరకు ముప్పైఐదు లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసి భూమీ పూజ చేయడం జర్గింది. అధేవిధంగా లొంగన్ గ్రామములో నాలుగు లక్షలతో డ్రైనేజీ పనులకు నిధులు మంజూరు చేయడం జర్గింది. సిద్దాపూర్ గ్రామములో పది లక్షలతో సీసీ రోడ్డు పనులకు నిధులు వెచ్చించి పనులను ప్రారంబించారు. ఈ కాక్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ మండల, గ్రామ స్థాయి నాయకులు తదితరులు పాల్గోన్నారు.

# స్పీకర్ ప్రసాద్ కుమార్, మంత్రులు ఉత్తమ్, పొంగులేటిలను కలిసిన మోతిలాల్





**– జ్ఞాపికను అందజేసిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు**

పాలకవీడు, మార్చి 15(తీన్మార్ న్యూస్): 33.83 కోట్లతో నిర్మించనున్న పాలకవీడు మండలం బెట్టే తండా ఎత్తిపోతల పథకం శంకుస్థాపనకు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు కెప్టెన్ నలమద ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పాలకవీడు మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులకు జిల్లా



సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాలోతు మోతిలాల్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ సెక్రటేరియట్ లో స్పీకర్, మంత్రుల చాంబర్లలో వేర్వేరుగా మర్యాదపూర్వకంగా కలిసి మారుమూల గిరిజన ప్రాంతానికి విచ్చేసి రైతుల చిరకాల వాంఛ నెరవేర్చిన మంత్రులకు, శాసనసభ స్పీకర్ లకు కృతజ్ఞతలు తెలిపి శాలువాలు కప్పి సన్మానం చేసి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి శంకర్ నాయక్, పాలకవీడు ఎంపీపీ భూక్యా గోపాల్ నాయక్, పాలకవీడు, నేరేడుచర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్వి సుబ్బారావు, కొణతం చిన వెంకటరెడ్డి, నేరేడుచర్ల పట్టణ కౌన్సిలర్ బైరెడ్డి జితేందర్ రెడ్డి, నాయకులు నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకిచ్చిన హామీలేమయ్యాయి?

**– మోడీ సర్కారు మాటలకే పరిమితం**

**– వచ్చే ఎన్నికల్లో గద్దెదించుతాం : ఎస్కేఎం మహాధర్నాలో నాయకుల హెచ్చరిక**



హైదరాబాద్: రైతాంగ ఉద్యమ సందర్భంగా రైతులకిచ్చిన రాతపూర్వక హామీలు ఏమయ్యాయని సంయుక్త కిసాన్ మోర్చా ( ఎస్కేఎం) రాష్ట్ర నాయకులు ప్రశ్నించారు. ప్రధాని మోడీ మాటలకే పరిమితమవుతున్నారని విమర్శించారు. అన్నదాతలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని మోడీ అమలు చేయలేదన్నారు. ఎస్కేఎం అఖిలభారత కమిటీ పిలుపులో భాగంగా గురువారం హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించిన మహాధర్నాలో ఎస్కేఎం రాష్ట్ర నాయకులు టి. సాగర్, పశ్య పద్మ, బి. వెంకట్, రాయల చంద్రశేఖర్, మండల వెంకన్న, విస్సా కిరణ్, మామిడాల బిక్షపతి, జక్కుల వెంకటయ్య, కాంతయ్య, శంకర్, వి. కృష్ణ, బి. రాము మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కనీస మద్దతు ధరల చట్టం చేయాలని డిమాండ్ చేశారు. రైతుల రుణాలన్నీ ఏకకాలంలో మాఫీ చేయాలన్నారు. విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించాలని మోడీ సర్కారును కోరారు. పంటల బీమా పథకాన్ని రైతాంగానికి ఉపయోగపడే విధంగా మార్చాలని సూచించారు. రైతులకు నెలకు పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి అజరు కుమార్ మిశ్రాపై చర్యలు తీసుకోవాలన్నారు. రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్మిక సంఘాల నాయకులు భూపాల్, సూర్యం, ఎం. శ్రీనివాస్, జనార్ధన్ మాట్లాడుతూ కనీస వేతనం రూ. 26వేలు నిర్ణయించాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణ ఆపాలని సూచించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా మార్చారని విమర్శించారు. ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. యువజన, విద్యార్థి, వృత్తి సంఘాల నాయకులు అనగంటి వెంకటేష్, మహేష్, లెల్లెల బాలకష్ణ మాట్లాడుతూ యువతకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మబలికి అధికారంలోకి వచ్చిన మోడీ మోసం చేశారన్నారు. మహిళా సంఘాల నాయకులు ఝాన్సీ, సంధ్య, సజయ మాట్లాడుతూ ప్రధాని మోడీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకు పూనుకుంటున్నారని విమర్శించారు. మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజలందరు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆర్. వెంకట్ రాములు (వ్యవసాయ కార్మిక సంఘం), ఎస్. రమ, వంగూరు రాములు, సోమన్న (సీఐటీయూ), మూడ్ శోభన్, మాటూరి బాలరాజు గౌడ్, రామచందర్, ముసలయ్య, తిరుపతిరెడ్డి, టి. కిషోర్ (తెలంగాణ రైతు సంఘం), కోట రమేష్ (డీవైఎఫ్ఐ), అరుణ, అనురాధ (ఐఎఫ్‌టీయూ) తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి కైలాష్ పతి గౌడ్ సేవలు మరువలేనివి

**– తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, ప్రోటోకాల్ చైర్మన్ హర్కర వేణుగోపాల్ రావు**



ఇబ్రహీంపట్నం, మార్చి 15(తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలోని శేరిగూడ గ్రామంలో ఓ ప్రత్యేక కార్యక్రమానికి హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ప్రోటోకాల్ చైర్మన్ హర్కర వేణుగోపాలరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్ల కైలాష్ పతి గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ప్రోటోకాల్ చైర్మన్ శ్రీ హర్కరా వేణుగోపాలరావు మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎంతో బలంగా ఉందని దాన్ని మరింత పటిష్టం చేయాల్సిన బాధ్యత యువ నాయకుల పైనే ఉందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలందరికీ న్యాయం జరుగుతుందని, అనునిత్యం ప్రజా సమస్యలపైనే దృష్టిసారించి విశ్రాంతి లేకుండా తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి శ్రమిస్తున్నారని తెలిపారు. సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తాళ్ల కైలాస్పతి గౌడ్ ను అభినందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, భవిష్యత్తులో మరిన్ని జన్మదిన వేడుకలు వైభవపీతంగా చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీకి తాళ్ల కైలాష్ పత్తి గౌడ్ ఎంతో సేవ చేశారని ఆయనను కొనియాడారు. రాజకీయంగా, ఆర్థికంగా ఎదిగి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ జాయింట్ సెక్రటరీ నీరుడు సాయిరాజ్, కాంగ్రెస్ నాయకులు మాదాసు మహేందర్, ముదిగొండ శ్రీధర్, బినామోని సురేష్, మాదాసు విజయందర్, సీత రమేష్, మెడిబాయి ప్రవీణ్, పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


# ఉచితాలైతే ఇస్తరు.. చేసిన పనులకు పైసలివ్వరా!: హైకోర్టు

**కోర్టు ఉత్తర్వులంటే అలుసా?**

**ఆదేశాలు ఎలా అమలు చేయించాలో మాకు తెలుసు**

**నీటిపారుదల శాఖ అధికారుల తీరుపై ఆగ్రహం**

**కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించాలని హైకోర్టు ఆదేశాలు**



హైదరాబాద్ : పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించని ప్రభుత్వం.. ఉచితాలను ధారాదత్తం చేయడానికి వెనుకాడటం లేదని హైకోర్టు వ్యాఖ్యానించింది. పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించరుగానీ ఉచిత పథకాల పేరుతో మాత్రం రూ.కోట్లు పంపిణీ చేస్తారని ఆక్షేపించింది. బిల్లులు చెల్లించాలని తాము జారీచేసిన ఆదేశాలను అధికారులు పట్టించుకోకపోవడాన్ని తీవ్రంగా పరిగణించింది. ఆ ఉత్తర్వులను ఎలా అమలుచేయించాలో తమకు తెలుసునని వ్యాఖ్యానించింది. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పనులకు సంబంధించి రూ. 28.97 కోట్లు, శ్రీపాదసాగర్ పనులకు సంబంధించి రూ. 76.53 కోట్లు చొప్పున బకాయిలు చెల్లించాలంటూ గత డిసెంబర్‌లో జారీచేసిన ఆదేశాలను అమలుచేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తంచేసింది. శ్రీపాదసాగర్ పనులు చేసినా బిల్లులు చెల్లించకపోవడంతో నవయుగఐవీఆర్, సీఎల్ఎస్ఈడబ్ల్యూతో కూడిన సంయుక్త భాగస్వామ్య సంస్థ గతంలో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిని విచారించిన కోర్టు.. ఆ బిల్లులను పది రోజుల్లోగా చెల్లించాలని గత డిసెంబర్‌లో ఆదేశించింది. ఆ ఆదేశాలు అమలుకాకపోవడంతో ఆ సంస్థ కోర్టు ధికరణ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై జస్టిస్ బీ విజయ్‌సేన్‌రెడ్డి గురువారం విచారణ జరిపారు.

ఈ సందర్భంగా బిల్లులు చెల్లించేందుకు ఏడు దశల్లో క్లియరెన్స్‌లు రావాల్సి ఉంటుందని, మరో మూడు నెలల గడువు కావాలని ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది రాహుల్‌రెడ్డి కోరారు. దీనిపై స్పందించిన హైకోర్టు.. కోర్టుధికరణ కేసులో నోటీసులు జారీచేసి మూడునెలలు అవుతున్నదని, ఇంకో మూడునెలలు గడువు కోరడం ఏమిటని ప్రశ్నించింది. బిల్లుల క్లియరెన్స్ విధానం ఎలా ఉన్నా కోర్టు అదేశాలు అమలు చేయాల్సిందేనని తేల్చి చెప్పింది. డాక్టర్ తన దగ్గరకు వచ్చిన సాధారణ రోగికి వైద్యం చేయడానికంటే ముందు ప్రాణాపాయస్థితిలో ఉన్న వారికి ప్రాధాన్యం ఇస్తారని, అదేవిధంగా పనులు పూర్తిచేసిన వాటికి ప్రభుత్వం ముందుగా బిల్లులు చెల్లించాలని వ్యాఖ్యానించింది. ఉదాసీనత, నిర్లక్ష్య ధోరణి ఎంతమాత్రం ఉపేక్షించబోమని తేల్చి చెప్పింది. సాంకేతిక కారణం చూపి విచారణను వాయిదా కోరడం సబబుకాదని వ్యాఖ్యానించింది. బిల్లులను ఏప్రిల్ 4లోగా చెల్లించాల్సిందేనని ఉత్తర్వులు జారీచేసింది. తదుపరి విచారణను వాయిదా వేసింది.

# రామన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో మాన్య శ్రీ కాన్సిరాం 90వ జయంతి వేడుకలు



రామన్నపేట, మార్చి 15(తీన్మార్ న్యూస్): బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు, బహుజన రాజ్యాధికార పితామహుడు మాన్యశ్రీ కాన్షీరాం 90 జయంతి వేడుకలు సందర్భంగా రామన్నపేట మండల కమిటీ అధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు పావురాల నరసింహ యాదవ్ మాట్లాడుతూ భారతదేశ సామాజిక వ్యవస్థలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మత మైనారిటీ వర్గాలుఅక్షరానికి, సంపదకు, అధికారానికి దూరంగా నెట్టివేయబడ్డాయి. ఈ వర్గాలను బహుజన మహనీయుల సిద్ధాంతంతో రాజకీయంగా ఏకం చేసి అణగారిన వర్గాలకు రాజ్యాధికారాన్ని అందించిన యోధుడు మాన్యశ్రీ కాన్షీరాం. బహుజన వర్గాలకురాజ్యాధికారమే లక్ష్యంగా కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు సైకిల్ యాత్ర చేసిఉద్యోగులను, మేధావులను,విద్యార్థులను, ప్రజలందరిని ఏకం చేసి బహుజనులకు అధికారాన్ని అందించి దేశ రాజకీయాల్లో కొత్త చరిత్ర లిఖించిన మహోన్నత రాజకీయ శిఖరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మేడి సంతోష్, మండల మహిళా కన్వీనర్ బందెల అనిత, మండల ప్రధాన కార్యదర్శి నకిరేకంటి నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# సాగర్‌లో నిల్వ లేదు.. పంటలకు నీళ్లు ఇవ్వలేం: మంత్రి పొంగులేటి

**హుజూర్‌నగర్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**

**ఇటీవలే కోదాడకు నీళ్లిస్తామన్న మంత్రి ఉత్తమ్**

**ఇంతలోనే ఇద్దరు మంత్రుల విరుద్ధ ప్రకటనలు**

**2015లో 508 అడుగులు ఉన్నా నీటి విడుదల**

**ప్రస్తుతం 514 అడుగులున్నా సర్కారు హ్యాండ్సప్**



సూర్యాపేట: శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల్లో నీళ్లు లేవని, అందుకే పంటలకు నీళ్లు ఇవ్వలేమని రెవెన్యూ, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తేల్చి చెప్పారు. గురువారం భారీ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌తో కలిసి సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలతోపాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన చేశారు. నాగార్జునసాగర్ ఆయకట్టులో మంత్రులు పర్యటిస్తుండటంతో ఎండిపోతున్న పంటలకు నీటి విడుదలపై శుభవార్త చెప్తారని రైతులు ఆశ పడ్డారు. అయితే, ప్రాజెక్టుల్లో నీళ్లు లేనందున తమ ప్రభుత్వం రైతులకు నీళ్లు ఇవ్వలేకపోతున్నదని స్పష్టం చేశారు. 'గత ప్రభుత్వం కారణంగా వర్షాలు పడలేదు. దాంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి. పంటలకు మా ప్రభు త్వం నీళ్లివ్వలేని పరిస్థితి నెలకొన్నది. నీళ్లు లేకపోతే కొత్తగా వచ్చిన మా ప్రభుత్వాన్ని నిందిస్తున్నారు' అని వ్యాఖ్యానించారు. ఇటీవల జలసౌధలో జరిగిన సమావేశంలో కోదాడకు నీళ్లు ఇస్తామని ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటించారు. ఆయన ప్రకటించిన రెం డ్రోజుల్లోనే, మరో మంత్రి పొంగులేటి విరుద్ధ ప్రకటన చేయడం గమనార్హం. వాస్తవానికి 2015 యాసంగిలో సాగర్ జలాశయ నీటి మట్టం 508 అడుగుల్లో ఉన్నా ఎడమ కాల్వ పరిధిలో ఎండిపోతున్న పంటల కోసం నాటి సీఎం కేసీఆర్‌తో మాట్లాడి అప్పటి జిల్లా మం త్రి జగదీశ్‌రెడ్డి నీటిని విడుదల చేయించారు.

ప్రస్తుతం సాగర్ నీటిమట్టం 514 అడుగుల్లో ఉన్నది. గతంలో పోల్చితే 6 అడుగులు ఎక్కువేఉన్నా నీళ్లివ్వలేమని కాంగ్రెస్ ప్రభుత్వం చె ప్తుండటం గమనార్హం. నిన్న నల్లగొండలో మం త్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కూడా నీళ్లు ఇవ్వలేమని కరాఖండీగా చెప్పారు. దీనిపై ఆయకట్టు రైతు లు మండిపడుతున్నారు. ప్రభుత్వం నీళ్లు విడుదల చేస్తే చివరి దశలో ఉన్న పంటలను కాపాడుకుంటామని ప్రాధేయపడుతున్నారు.

# కాంగ్రెస్ నేత కుమారుడి వేధింపులకు ఎంబీఏ విద్యార్థి బలి.. ములుగులో దారుణం!




హైదరాబాద్ : హైదరాబాద్ దిల్‌సుఖ్‌నగర్‌లో ఎంబీఏ విద్యార్థిని సుంకర సాహితి ఆత్మహత్య కేసులో కొత్త విషయం వెలుగులోకి వచ్చింది. కాంగ్రెస్ నేత కుమారుడి వేధింపుల వల్లే ఆమె బలవన్మరణానికి పాల్పడినట్లు తెలుస్తోంది.

ఈ మేరకు బాధితురాలి కుటుంబానికి న్యాయం జరగాలని గురువారం సాయంత్రం పలువురు కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ చేపట్టారు.

వివరాల్లోకి వెళ్తే.. ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఆలుబాక గ్రామానికి చెందిన వెంకట సుబ్బారావు కుమార్తె సుంకర సాహితి (26) ఎంబీఏ పూర్తి చేసింది. ఉద్యోగం చేస్తూ కుటుంబానికి చేదోడువాదోడుగా ఉండాలని కొంతకాలం కిందట హైదరాబాద్‌కు వచ్చింది. దిల్‌సుఖ్‌నగర్‌లోని లక్ష్మీ ఉమెన్స్ హాస్టల్‌లో ఉంటూ ఉద్యోగం కోసం వెతుక్కుంటుంది. ఈ క్రమంలో బుధవారం మధ్యాహ్నం సాహితి.. హాస్టల్ గదిలోని ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. అయితే సాహితిని వెంకటాపురం మండలానికి చెందిన కాంగ్రెస్ నేత చిడెం మోహన్‌రావు కుమారుడు హరీశ్ కొద్దిరోజులుగా వేధిస్తున్నాడని.. బెదిరింపులకు కూడా పాల్పడ్డాడని మృతురాలి బంధువులు ఆరోపిస్తున్నారు. తండ్రి ప్రస్తుతం పీఏసీఎస్ అధ్యక్షుడు కావడంతో.. అతని అండ చూసుకుని సాహితిని మానసికంగా వేధింపులకు గురి చేశాడని తెలిపారు. ఈ విషయాన్ని మోహన్‌రావు దృష్టికి తీసుకెళ్తే.. కొడుకును మందలించాల్సిందిపోయి.. రివర్స్‌లో సాహితికి ఫోన్ చేసి బెదిరించాడని బంధువులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే మానసిక క్షోభకు గురైన సాహితి ఆత్మహత్య చేసుకుందని ఆరోపిస్తున్నారు. కాగా బాధితురాలి కుటుంబానికి న్యాయం జరగాలని వెంకటపురం మండల కేంద్రంలో గురువారం నాడు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.

# మంచి నీళ్ల కోసం రోడ్డెక్కిన జనం



మహబూబాబాద్ : కాంగ్రెస్ పాలనలో సాగు, తాగు నీటి కష్టాలు మళ్లీ మొదలయ్యాయి. నీళ్లు లేక పంటల ఎండిపోవడంతో రైతులు వరి చేన్లకు నిప్పు పెడుతున్నారు. మరోవైపు గుక్కెడు మంచి నీళ్ల కోసం జనం అల్లాడుతున్నారు.

తమ గొంతులు తడుపుకునేందుకు రోడ్డెక్కుతున్నారు. తాజాగా మహబూబాబాద్ పట్టణంలోని పలు కాలానీల్లో మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ CPI న్యూడె మోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ఖాళీ బిందెలతో పట్టణంలో భారీ ర్యాలీ చేపట్టారు. మహబూబాబాద్ మున్సిపల్ కార్యాలయం ఎదుట మహ ధర్నా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమీషనర్ రవీందర్ యాదవ్కి వినతిపత్రం అందజేశారు.

# ఉద్యమకారులపై అక్రమ కేసులు ఎత్తేయాలి

**- త్యాగాలు, బలిదానాలతో సాగిన ప్రత్యేక తెలంగాణ ఉద్యమాలు :రిటైర్డ్ జస్టిస్ చంద్రకుమార్**




బంజారాహిల్స్: తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారులపై అక్రమంగా పెట్టిన కేసులను, కేసీఆర్ పదేండ్ల పాలనలో ప్రజలపై పెట్టిన తప్పుడు కేసులను ఎత్తేయాలని హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి చంద్రకుమార్ ప్రభుత్వాన్ని కోరారు. లౌకిక ప్రజాస్వామిక ఐక్యకార్యాచరణ కమిటీ, తెలంగాణ ప్రజాస్వామిక రక్షణ వేదిక ఆధ్వర్యంలో హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో గురువారం రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. పాశం యాదగిరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో చంద్రకుమార్ మాట్లాడుతూ.. కొన్ని ప్రత్యేక అంశాలపై సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేస్తూ ఆమోదించామన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం మొదటి, మలిదశ పోరాటాలు వందలాది మంది త్యాగాలు, బలిదానాలతో సాగాయని తెలిపారు. కొన్ని వందల మంది విద్యార్థులు, పోరాటయోధులు ఈ ఉద్యమంలో అమరులయ్యారని చెప్పారు. అమరుల కుటుంబాల్లో ఈనాటికీ వెలుగులు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. త్యాగాల చరిత్రపై అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం ఉద్యమ కాలం నాటి కేసులను పూర్తిగా రద్దు చేయలేదని.. పైగా కేసీఆర్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడిన వందలాది మంది ఉద్యమకారులపై, ప్రజలపై తప్పుడు కేసులు బనాయించారని తెలిపారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి మాట్లాడుతూ.. ఉద్యమకారులకు, ప్రజలకు కష్టాలు, జైళ్లు, కేసులు, గద్దెనెక్కిన వారికి సౌఖ్యాలు అన్నట్టుగా కేసీఆర్ పాలన సాగిందని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన అనేక మందిపై అణచివేత కొనసాగిందన్నారు. క్టేసీఆర్ ఒక చక్రవర్తిలా, కేటీఆర్ ఉపచక్రవర్తిలా.. ఆయన కుటుంబం అంతా యువరాజు యువరాణుల్లా వ్యవహరించారని విమర్శిం చారు. అధికార యంత్రాంగం ముఖ్యంగా నాటి పోలీస్ యంత్రాంగం బీఆర్ ఎస్‌కు బానిసగా పనిచేసిందని ఆరోపించారు.

ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ఉద్యమకారులపై పెట్టిన కేసులన్నింటినీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎత్తేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా, కేసీఆర్ నియంతృత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడిన ఉద్యమకారులు, ప్రజాసంఘాల నాయకులు, పార్టీల నాయకులపై పెట్టిన కేసులను కూడా ఉపసంహరించాలని కోరారు. ఈ మేరకు ఒక తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశంలో తెలంగాణ జలసాధన సమితి కన్వీనర్ నైనాల గోవర్ధన్, తెలంగాణ ఉద్యమకారుడు పృధ్విరాజ్, సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.గోవర్ధన్, జర్నలిస్ట్ రఘు, తెలంగాణ జర్నలిస్ట్ ఉద్యమకారుడు విటల్ కరుణాకర్ దేశారు, సోగరా బేగం, జర్నలిస్ట్ శ్రావ్య, పర్వీన కళిదాజియ, పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకులు నాగేశ్వరరావు, ఎంసీపీఐ తుకారం నాయక్కు సతీష్ కుమార్, కామేశ్వరరావు తదితరులు ప్రసంగించారు.

# రాజాసింగ్‌పై అనుమానం అక్కర్లేదు

**- ఆరూరి పార్టీలో చేరుతారో లేదో తెలియదు**
**- ప్రజల వద్దకు అభివృద్ధి ఎజెండాతో ప్రధాని మోడీ**
**- 15, 16, 18 తేదీల్లో రాష్ట్రానికి ప్రధాని రాక**
**: ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్**



హైదరాబాద్: రాజాసింగ్‌పై ఎవ్వరికీ అనుమానం అక్కర్లేదనీ, బీజేపీ పట్ల నిబద్ధత గల ఆయన సేవలను పార్లమెంట్ ఎన్నికల్లో ఉపయోగించుకుంటామని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ చెప్పారు. బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ తమ పార్టీలో చేరుతారా? లేదా? అనేది తనకు తెలియదన్నారు. ప్రజల వద్దకు ప్రధాని మోడీ అభివృద్ధి ఎజెండాతో ముందుకెళ్తున్నారనీ, రాష్ట్రంలో శుక్ర, శని, ఆదివారాల్లో ఆయన పర్యటిస్తారని తెలిపారు. గురువారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రధాని మోడీ 15 రోజులుగా దేశంలో లక్షల కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తున్నారని తెలిపారు. విపక్షాలు అభివృద్ధి ఎజెండాను పక్కదోవ పట్టించేందుకు కుటుంబ, వంశపారంపర్య రాజకీయాలను తెరపైకి తెస్తున్నాయని విమర్శించారు. సీఏఏపై తప్పుడు ప్రచారం చేస్తూ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నాయని ఆరోపించారు. ప్రజల పౌరసత్వాలను రద్దు చేస్తామని ఎవ్వరూ చెప్పలేదన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఎన్నికలకు వెళ్తామంటే కుదరదనీ, తర్వాత చేస్తామంటే నమ్మే స్థితిలో ప్రజలు లేరని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పాటుకు మార్గం సుగమం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి తమ సర్కార్‌ను కూలగొట్టాలని చూస్తున్నాయని రేవంత్‌రెడ్డి పదేపదే ఆరోపణలు చేయడాన్ని ఖండించారు. అభద్రతాభావంతో ఆయన ఇలా మాట్లాడుతున్నారని విమర్శించారు. సర్కారును కాపాడుకోకుంటే ఆయన ఖర్మ అన్నారు. ఎన్నికల ద్వారానే తెలంగాణలో అధికారంలోకి వస్తామని నొక్కిచెప్పారు. కమ్యూనిస్టుల కంచుకోట త్రిపురలో జీరో సీటు నుంచి ఏకంగా అధికారంలోకి వచ్చామనీ, అలాంటిది ఇక్కడ ఎందుకు సాధ్యం కాదని ప్రశ్నించారు. పార్టీ అన్ని కోణాల్లో ఆలోచించే నేతలను చేర్చుకుంటున్న దనీ, దాడి చేసిన వారికి టికెట్లు ఎలా ఇస్తున్నారని మానేతలు ప్రశ్నిస్తే వారికి జవాబు చెప్పి నచ్చజెప్పుతామన్నారు.

# మహిళా భద్రతకు ప్రథమ ప్రాధాన్యం

**- మహిళలను వేధించే వారిమీద ఉక్కుపాదం**
**: రాచకొండ సీపీ తరుణ్ జోషి**



సిటీబ్యూరో: మహిళల భద్రతకు ప్రథమ పాధాన్యత ఇస్తున్నామని రాచకొండ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి తెలిపారు. మహిళల కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని.. వారి ఫిర్యాదుల పట్ల సత్వరమే స్పందించి తగిన విధంగా న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. గురువారం రాచకొండ కమిషనరేట్ పరిధిలోని సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌ను సీపీ సందర్శించి రికార్డులను పరిశీలించారు. సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. అలాగే షీటీమ్స్ బిల్డింగ్‌తోపాటు ఈ చలాన్ ఆఫీస్‌ను తనిఖీ చేశారు. అనంతరం కమిషనర్ సరూర్‌నగర్‌లోని సాయిబాబా ఆలయాన్ని సందర్శించి దర్శనం చేసుకున్నారు. ఆ తర్వాత ఆయన మాట్లాడుతూ.. మహిళలను వేధించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసు వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగించాలని, ప్రజలతో మమేకమై పని చేయాలని సూచించారు. బాధితులు ధైర్యంగా స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసే విధంగా పని వాతావరణం ఉండాలన్నారు. ట్రాఫిక్ ఈ-చలాన ఆఫీసు సిబ్బంది పనితీరును పరిశీలించారు. వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళలకు ప్రయాణాల్లో, పని ప్రదేశాల్లో, ఇతర చోట్ల ఎదురయ్యే వివిధ రకాల వేధింపుల నుంచి రక్షణ కోసం షీటీమ్స్ బృందాలు అన్ని వేళలా అందుబాటులో ఉంటాయన్నారు. హింస, నిరాదరణ ఎదుర్కొంటూ పోలీస్ స్టేషన్‌కు స్వయంగా రాలేని బాధితులు రాచకొండ వాట్సాప్ కంట్రోల్ రూమ్ 8712662111 నెంబర్‌కిగానీ, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా తక్షణమే స్పందించి న్యాయం చేకూరు స్తామని చెప్పారు. ఈ పర్యటనలో ఆయన వెంట ఎల్బీనగర్ డీసీపీ ప్రవీణ్ కుమార్, డీసీపీ వుమెన్ సేఫ్టీ ఉషా విశ్వనాథ్, ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాసులు, ఏసీపీ వెంకటేశం ఉన్నారు.

# కార్మిక, రైతాంగ సమస్యలే ఎన్నికల ఎజెండా

**- 1500 పరిశ్రమల్లో 2.50 లక్షల మంది కార్మికులు**
**- లేబర్ కోడ్‌లు తెచ్చిన మోడీ పట్ల తీవ్ర వ్యతిరేకత**
**- పంటలకు దక్కని కనీస మద్దతు ధరలు**
**- మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలో ప్రభావం చూపుతున్న సమస్యలు**



మెదక్: పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ రాబోతుంది. ఇప్పటికే ఆయా రాజకీయ పార్టీలు అభ్యర్థులను ఖరారు చేసే పనిలో బిజీబిజీగా ఉన్నాయి. మెతుకు సీమగా పేరొందిన మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలో బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పోటీ చేయనున్నాయి. రెండు దశాబ్దాలుగా మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలో జాతీయ పార్టీల అభ్యర్థులు గెలవలేకపోయారు. బీఆర్ఎస్ వరుసగా ఐదు పర్యాయాలు గెలుస్తూ వచ్చింది. ఈ సారి ఎన్నికల్లో ఎలాగైనా బీఆర్ఎస్‌ను ఓడించి గెల్చి తీరాలన్న పట్టుదలతో కాంగ్రెస్, బీజేపీలున్నాయి. పార్టీల బలాబలాల పరిస్థితి పక్కన పెబడితే.. పారిశ్రామిక, వ్యవసాయక ప్రాంతంగా ఉన్న మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలో కార్మిక, రైతాంగ సమస్యలే ఎన్నికల్లో తీవ్ర ప్రభావం చూపనున్నాయి. నియోజకవర్గం పరిధిలో ఉన్న వేలాది పరిశ్రమల్లో లక్షలాది మంది కార్మికులున్నారు. వీరికి సంబంధించి షెడ్యూల్ పరిశ్రమల్లో కనీస వేతనాల సవరణ జరగట్లేదు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాల్ని రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తేనుంది. బీడీ కార్మికుల సమస్యలూ ఉన్నాయి. వీటిపైనా కార్మిక వర్గం తీవ్ర ఆగ్రహంతో ఉంది. అదే విధంగా పంటలకు కనీస మద్దతు ధర లేకపోవడం, కేంద్రం నల్ల చట్టాల్ని తెచ్చి వ్యవసాయాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టాలని చేస్తున్న నిర్ణయాల ప్రభావం కూడా తీవ్రంగా ఉండనుంది. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గానికి ఎంతో ప్రత్యేకత ఉంది. 18.12 లక్షల మంది ఓట్లున్నారు. వీరిలో కార్మికులు, రైతులే పది లక్షల వరకు ఉన్నారు. పటాన్‌చెరు, సంగారెడ్డి, నర్సాపూర్, మెదక్, గజ్వేల్, సిద్దిపేట అసెంబ్లీ నియోకజవర్గాల్లో భారీ, మధ్యతరహా పరిశ్రమలు విస్తరించి ఉన్నాయి. దుబ్బాక, మెదక్ నియోజకవర్గాల్లో బీడీ పరిశ్రమ విస్తరించింది. అదే విధంగా మెదక్, నర్సాపూర్, సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక వంటి అసెంబ్లీ నియోజకవర్గాల్లో వ్యవసాయమే ప్రధాన జీవనాధారంగా ఉంది. కాళేశ్వరం, సింగూరు జలాల వినియోగంతో పటాన్‌చెరు మినహా అన్ని నియోజకవర్గాల్లోనూ వరి, పత్తి, చెరకు, మామిడి వంటి పంటలు 10 లక్షల ఎకరాల్లో పండుతున్న పరిస్థితి ఉంది. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం ఏర్పడాలనే విషయాలపై అసెంబ్లీ ఎన్నికలు నిర్ణయించినా.. పార్లమెంట్ ఎన్నికల్లో ఓటర్ల ఆలోచన వేరుగా ఉండనుంది. కేంద్రంలో ఏ పార్టీ అధికారంలోకి వస్తే తమకు మేలు చేకూరుతుందనే విషయాల్ని ఓటర్లు ఆలోచించే అవకాశముంది. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ ఇంత కాలం తీసుకున్న నిర్ణయాలు మేలు చేశాయా.. కీడు చేశాయా..? అనే అంశాలను కూడా ఓటరు పరిశీలన చేసే అవకాశముందని రాజకీయ విశ్లేషకులు బావిస్తున్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులివ్వాలి

**- విద్యా, ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శులకు సీఐటీయూ వినతి**



హైదరాబాద్: మధ్యాహ్న భోజన కార్మికులకు సంబంధించి ఈ కుబేరులో ఉన్న పెండింగ్ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సీఐటీయూ అనుబంధం) కోరింది. ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి బుర్రా వెంకటేశం, ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ.రమ, ఉపాధ్యక్షులు వై.స్వప్న వినతిపత్రాలను అందజేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు 2023 నవంబర్ నుంచి కార్మికులకిచ్చే గౌరవ వేతనం, అల్పాహారం, బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. నెలల తరబడి బిల్లులు రాకపోవడంతో అప్పులు చేసి ప్రభుత్వానికి ఎదురు పెట్టుబడి పెట్టి, వంట చేసి పెడుతున్న తీరును వివరించారు. చేసిన అప్పులకు వడ్డీలు పెరిగిపోతున్నాయనీ, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తున్నదని తెలిపారు. సుదీర్ఘకాలం పోరాటాల తర్వాత మధ్యాహ్న భోజన కార్మికులకు ఉన్న వేతనంపై రూ.2 వేలు పెంచారనీ, దాన్ని కూడా సక్రమంగా ఇవ్వడం లేదని వాపోయారు. బిల్లులను కార్మికుల వ్యక్తిగత ఖాతాల్లోనే వేయాలని కోరారు. నిత్యావసర ధరలకు అనుగుణంగా పిల్లలకిచ్చే మెనూ చార్జీలను పెంచాలని విన్నవించారు. ప్రస్తుతం కేటాయిస్తున్న బడ్జెట్ పాత మెనూకే సరిపోవడం లేదనీ, ఇప్పుడు కొత్తగా అల్పాహారం పెట్టాలని ఒత్తిడి చేస్తున్నారని చెప్పారు. టిఫిన్ కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని కోరారు. గుడ్లకు బడ్జెట్ అదనంగా కేటాయించాలనీ, లేకుంటే అంగవాడీ కేంద్రాలకు సరఫరా చేస్తున్నట్టుగానే మధ్యాహ్న భోజన పథకానికి కూడా సరఫరా చేయాలని కోరారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణకు అవసరమైన గ్యాస్‌ను సబ్సిడీకి ఇవ్వాలనీ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.10 వేల వేతనం, గుర్తింపు కార్డులివ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్మికులకు కాటన్ బట్టల యూనిఫాం, ప్రమాదబీమా, పీఏఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు.

# గుత్తికోయగూడెంను అధికారుల సందర్శన

**- రవాణా సౌకర్యం లేక ట్రాక్టర్‌లో పయనం**



ములుగు: ములుగు జిల్లా వెంకటాపూర్ మండల శివారులోని సుమారు 12 కిలోమీటర్ల దూరంలో రోల్ బండ అటవీ ప్రాంతంలో గుత్తి కోయల గూడెం ఉంది. ఇక్కడ సుమారు 25 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి.

కానీ, రవాణా, రోడ్డు సౌకర్యం సరిగా లేదు. ఎవరైనా గూడెంను సందర్శించా లన్నా.. గూడెం వాళ్లు అవసరాల రీత్యా బయటకు వెళ్లాలన్నా 12 కిలోమీటర్లు దూరభారం పడాల్సిందే. ఈ క్రమంలో గురువారం మాతా సంరక్షణ, పోషణ జాయింట్ డైరెక్టర్ (ఎంహెచ్ఎన్) డాక్టర్ పద్మజ, డాక్టర్ సౌజన్య స్థానిక మెడికల్ ఆఫీసర్ చీర్ల శ్రీకాంత్ డాక్టర్ పవన్ కుమార్‌తో కలిసి గూడెంను సందర్శించేందుకు వచ్చారు.

అంతకుముందు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఆస్పత్రిలో జరుగుతున్న ఆరోగ్య మహిళా కార్యక్రమం గురించి డాక్టర్ రిషితను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బంది హాజరు పట్టిక, మందుల నిల్వల రిజిస్టర్లు పరిశీలించి ఫార్మసిస్ట్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ట్రాక్టర్ సాయంతో 12 కిలోమీటర్లు అడవిలో ప్రయాణించి రోల్ బండకు చేరుకొని అక్కడ నివాసం ఉంటున్న గుత్తి కోయల వద్దకు వెళ్లి వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి వారందరికీ అవసరమైన మందులను అందజేశారు. దాంతో అధికారుల సేవలు భేష్ అంటూ పలువురు కొనియాడారు. ఇప్పటికైనా గుత్తికోయగూడెంకు కనీస సౌకర్యాలు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు. కార్యక్రమంలో సీహెచ్ఓ సదానందం, హెచ్ఈ భాస్కర్, ఏఎన్ఎంలు స్వప్న, అనురాధ, వజ్రమ్మ, ఎల్టి కృష్ణ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయాంలోనే అనుమతులు తీసుకున్నాం

**: ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి**



హైదరాబాద్ : కాంగ్రెస్ పార్టీ హయాంలోనే లక్డారం క్వారీ అనుమతులు తీసుకున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.

క్వారీని నా సోదరుడు మధుసూదన్ రెడ్డి చూస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఇబ్బంది పెడుతున్నదని ఆరోపించారు. 2011-12లో కాంగ్రెస్ పార్టీ హయాంలోనే క్వారీ లీజుకు తీసుకున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.

క్వారీకి సంబంధించిన అన్ని అనుమతులు తమకు ఉన్నాయని చెప్పారు. మేం తప్పు చేసినట్లు తేలితే జరిమానా విధించాలన్నారు. బెదిరింపులకు బయపడేదిలేదని, ప్రజా కోర్టులో తేల్చుకుంటామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నేతలపై తప్పుడు కేసులు పెడుతున్నారని విమర్శించారు. ఏదైనా తప్పు చేస్తే నోటీసులు, పెనాల్టీ వేయాలి. అంతేకాని తెల్లవారుజామున 3 గంటలకు మధుసూదన్ రెడ్డిని అరెస్ట్ చేయడం చట్ట విరుద్ధమన్నారు.

# జీపీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

**- పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలి**
**- డిప్యూటీ సీఎం మల్లుభట్టి విక్రమార్కకు సీఐటీయూ బృందం వినతి**

హైదరాబాద్: గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలనీ, వారి వేతనాల కోసం బడ్జెట్‌లో ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఆరేడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతన బకాయిలను వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కకు వినతిపత్రాన్ని ఆ యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు పాలడుగు భాస్కర్, ఉపాధ్యక్షులు పి.సుధాకర్, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శులు జె.వెంకటేశ్, జె.చంద్రశేఖర్ అందజేశారు. ఈ సందర్భంగా జీపీ కార్మికుల సమస్యలను డిప్యూటీ సీఎం దృష్టికి వారు తీసుకెళ్లారు. కారోబార్, బిల్‌కలెక్టర్లకు సహాయకార్యదర్శులుగా ఉద్యోగోన్నతి కల్పించాలని కోరారు. మల్టీపర్పస్ విధానం వల్ల కార్మికులు పడుతున్న ఇబ్బందులను వివరించారు. జీపీ కార్మికుల్లో దళితులు, బలహీన సామాజిక తరగతులకు చెందిన వారే ఎక్కువగా ఉన్నారని చెప్పారు. పాత కార్మికులకు ప్రస్తుతం చెల్లిస్తున్న రూ.9,500 వేతనాన్ని అదనంగా నియమించిన కార్మికులకు పంచి ఇవ్వడంతో నెలకు రూ.3,500, రూ.4 వేలకు మించి రావడం లేదనీ, ఆ వేతనాలు కూడా నెలల తరబడి ఇవ్వకపోవడంతో కార్మికులు అర్ధాకలితో, అప్పులు చేసుకుని బతుకుతున్నారని వాపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం జీపీ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు.

# సర్కార్ బడుల నిర్వహణ.. స్వయం సహాయక సంఘాలకు

హైదరాబాద్ : రాష్ట్రంలోని సర్కారు బడుల నిర్వహణ బాధ్యతను స్వయం సహాయక సంఘాల(ఎస్‌హెచ్‌జీ)కు ప్రభుత్వం అప్పగించింది. ఇందుకు పాఠశాల స్థాయిలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.

ఈ మేరకు విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం బుధవారం జీవో5 జారీ చేశారు. బడుల్లో మౌలిక వసతుల కల్పన, నాణ్యమైన విద్య అందించేందుకు ఈ నిర్ణయం తీసుకొన్నట్టు ప్రభుత్వం వెల్లడించింది. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళా సంఘాలతో కూడిన విలేజ్ ఆర్గనైజేషన్స్, పట్టణ ప్రాంతాల్లోని ఏరియా లెవల్ ఫెడరేషన్స్‌కు బడుల నిర్వహణలో భాగస్వామ్యం కల్పిస్తారు. శానిటేషన్, యూనిఫారాలు, మధ్యాహ్నం భోజనం సహా మొత్తం 10 అంశాలను ఎంపిక చేసి వీటి నిర్వహణ, పర్యవేక్షణ బాధ్యతలప్పగించారు. గ్రామ, ఏరియా ఫెడరేషన్ అధ్యక్షురాలు ఈ కమిటీకి చైర్‌పర్సన్‌గా ఉంటారు. సంబంధిత పాఠశాల హెచ్‌ఎం మెంబర్ కన్వీనర్ అండ్ కోఆర్డినేటర్‌గా ఉంటారు. ఈ కమిటీకు సంబంధించిన మార్గదర్శకాలను పాఠశాల విద్యాశాఖ త్వరలోనే జారీచేయనున్నది. తాజాగా, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఏర్పాటుతో ఇప్పటివరకు పాఠశాల నిర్వహణను పర్యవేక్షించే స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ (ఎస్‌ఎంసీ)లు రద్దు కావడం ఖాయమని అధికారుల ద్వారా తెలిసింది. అయితే, దీనిపై మార్గదర్శకాల్లో పూర్తి స్పష్టత రానున్నది.

# ఆదివాసులకు వసతులు కల్పించాలి

## - కలెక్టరేట్ ఎదుట బైటాయింపు



ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కుమురం భీం కాలనీలో నివాసముంటున్న ఆదివాసులకు పట్టాలతో పాటు మౌలిక వసతులు కల్పించాలని తుడుం దెబ్బ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు గోడం గణేష్ అన్నారు. బుధవారం ఆదివాసులు నోటికి నల్లగుడ్డలు కట్టుకొని ర్యాలీగా కలెక్టరేట్ వరకు వచ్చారు. ప్రధాన గేటు ఎదుట బైటాయించి నినాదాలు చేశారు. వీరి ఆందోళనకు బీజేపీ రాష్ట్ర నాయకులు చిట్యాల సుహాసినిరెడ్డి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా గోడం గణేష్ మాట్లాడుతూ.. ఏండ్లుగా కుమురం భీం కాలనీ ఆదివాసులు పట్టాలు, మౌలిక వసతుల కోసం ఉద్యమాలు చేస్తున్నా అధికారుల నుంచి ఎలాంటి స్పందనా రావడం లేదన్నారు. ఇలానే నిర్లక్ష్యం చేస్తే ఆదివాసులు మరో మిలిటెంట్ ఉద్యమం చేయాల్సి వస్తుందన్నారు. కాలనీలో నివాసం ఉంటున్న వారికి జీవో 58 ప్రకారం పట్టాలు జారీ చేయడంతో పాటు కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. బీజేపీ నాయకులు చిట్యాల సుహాసినిరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం ఆదివాసుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క స్పందించి ఆదివాసులకు మౌలిక సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# కిలోన్నర బంగారు అభరణాలు, 21 ప్లాట్లు.. జమ్మికుంట తహసీల్దార్‌కు 12 కోట్ల అక్రమాస్తులు



జమ్మికుంట: ఆదాయానికి మించి అక్రమాస్తులు కూడబెట్టారన్న ఆరోపణలతో కరీంనగర్ జిల్లా జమ్మికుంట తహసీల్దార్ రజిని ఇంటిపై ఏసీబీ అధికారులు పంజా విసిరారు.

హనుమకొండలోని కేఎల్‌ఎన్‌రెడ్డి కాలనీలో ఉన్న ఆమె నివాసంలో బుధవారం తెల్లవారుజాము నుంచి సోదాలు నిర్వహించారు.

మరో ఐదు చోట్ల ఆమె సమీప బంధువుల ఇండ్లలోనూ ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. గతంలో రజిని పనిచేసిన ధర్మసాగర్‌లోనూ తనిఖీలు చేశారు. తనిఖీల్లో ఇంటి స్థలా లు, వ్యవసాయ భూముల డాక్యుమెంట్లు, బంగారు ఆభరణాలు, కొంత నగదు స్వా ధీనం చేసుకున్నారు. రూ.25 లక్షల బ్యాంకు బ్యాలెన్స్ గుర్తించి, బ్యాంకు అధికారులకు సమాచారమిచ్చి సీజ్ చేయించారు. రజనీ అక్రమ ఆస్తుల వివరాలను కరీంనగర్ ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి మీడియాకు తెలిపారు.

ప్రభుత్వ విలువ రూ.3.12 కోట్లు కాగా, బహిరంగ మార్కెట్‌లో రూ.12 కోట్లుగా ప్రాథమిక విచారణలో తేలిందని వెల్లడించారు. ఇంకా దర్యాప్తు కొనసాగుతున్నదని తెలిపారు. ఇప్పటివరకు రూ.12 కోట్ల అక్రమ ఆస్తుల్లో రెండు అంతస్థుల భవనం, 21 ప్లాట్లు, ఏడు ఎకరాల వ్యవసాయ భూమి, 25 లక్షల బ్యాంకు బ్యాలెన్స్, కిలోన్నర బంగారు అభరణాలు, రెండు కార్లు, మూడు బైక్‌లు, లక్షన్నర నగదు ఉన్నాయని పేర్కొన్నారు. సోదాల అనంతరం రజినిని అరెస్ట్ చేసి, కరీంనగర్ ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరిచారు. కోర్టు ఆదేశాలతో ఆమెను రిమాండ్‌కు తరలించారు.

అనేక ఆరోపణలు

రజిని ఉమ్మడి వరంగల్ జిల్లాలోని శాయంపేట, హసన్‌పర్తి, ధర్మసాగర్, తదితర రెవెన్యూ మండలాల్లో పనిచేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఆగస్టులో బదిలీపై జమ్మికుంట తహసీల్దార్‌గా వచ్చారు. గతంలో పనిచేసిన పలు మండలాల్లో అవకతవకలు, ధర్మసాగర్ మండలంలో ఓ భూవివాదం, జమ్మికుంటలో కొన్ని వివాదస్పద నిర్ణయాలు.. తదితర అంశాలపై ఏసీబీకి ఫిర్యాదులు వెళ్లినట్టు తెలిసింది.

# అమెరికా వర్సిటీ సీటు సాధించిన 'సుప్రీం' వంటమనిషి కుమార్తె ప్రజ్ఞ



న్యూఢిల్లీ: కలలు కనడం సులువే. వాటిని నెరవేర్చుకోవడమే కష్టం. నిరంతర శ్రమ, పట్టుదల, అంకితభావంతో కలలు సాకారం చేసుకొనేవారు కొందరే ఉంటారు.

అలాంటి కొందరిలో ఒకరే ప్రజ్ఞ. సుప్రీంకోర్టులో పని చేస్తున్న వంట మనిషి కుమార్తె ప్రజ్ఞ(25) అమెరికాలోని అత్యున్నత విశ్వవిద్యాలయాల్లో న్యాయశాస్త్రంలో మాస్టర్స్ డిగ్రీ అభ్యసించే అరుదైన అవకాశం దక్కించుకున్నారు. న్యాయశాస్త్రంలో ప్రతిభా పాటవాలు ప్రదర్శిస్తున్న ప్రజ్ఞను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్‌తోపాటు ఇతర న్యాయమూర్తులు బుధవారం సుప్రీంకోర్టు ప్రాంగణంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఆమె ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, దేశానికి సేవలందించాలని వారు ఆకాంక్షించారు. భారత రాజ్యాంగంపై రచించిన మూడు పుస్తకాలపై వారంతా సంతకాలు చేసి, ఆమెకు బహూకరించారు.

స్వయంకృషి, పట్టుదలతో ప్రజ్ఞ ఈ స్థాయికి చేరుకున్నారని, భవిష్యత్తులో ఆమెకు తమ వంతు తోడ్పాటు అందిస్తామని జస్టిస్ డీవై చంద్రచూడ్ చెప్పారు. పిల్లలు వారి కలలు నెరవేర్చుకొనేలా ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రభుత్వంతోపాటు తల్లిదండ్రులపైనా ఉందని సూచించారు. సన్మాన కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా తిలకించిన ప్రజ్ఞ తల్లిదండ్రులు భావోద్వేగానికి గురయ్యారు. వారిని కూడా న్యాయమూర్తులు సన్మానించారు. అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా, యూనివర్సిటీ ఆఫ్ మిషిగాన్‌లో మాస్టర్స్ చదవడానికి ప్రజ్ఞకు అవకాశం దక్కింది. స్కాలర్‌షిప్ లభించింది. ఆమె తండ్రి అజయ్ సమాల్ సుప్రీంకోర్టు వంట మనిషి. న్యాయశాస్త్రంలో ఉన్నత చదవులు చదవడానికి జస్టిస్ డీవై చంద్రచూడ్ తనకు స్ఫూర్తిగా నిలిచారని ప్రజ్ఞ చెప్పారు. ప్రజ్ఞ ప్రస్తుతం సుప్రీంకోర్టుకు చెందిన సెంటర్ ఫర్ రీసెర్చ్ అండ్ ప్లానింగ్‌లో రీసెర్చర్‌గా పనిచేస్తున్నారు.


# నీరటి రవి ఆత్మహత్య కేసులో పలువురి అరెస్టు

- ఒత్తిడి, బెదిరింపులతోనే ఆత్మహత్య
- డబ్బులు ఎగ్గొట్టిన జీఎస్‌ఎన్ ఫౌండేషన్
- బెదిరింపులకు పాల్పడిన విలేకరులు
- చేసేదేమీ లేక పిల్లలను చంపి, ఆత్మహత్య చేసుకున్న రవి
- మీడియాకు వివరాలు వెల్లడించిన.. రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్



గండిపేట్: రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం టంగుటూరులో చిట్టీల పేరుతో మోసపోయి పిల్లలను చంపి, తండ్రి ఆత్మహత్య చేసుకున్న ఘటనలో అసలు కారకులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులకు సంబంధించిన వివరాలను నార్సింగి ఏసీపీ కార్యాలయంలో రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ మీడియాకు వెల్లడించారు. శంకర్‌పల్లి మండలం టంగుటూరు గ్రామానికి చెందిన నీరటి రవి 2022లో టంగుటూరుకి చెందిన తిరుపతిరావు అనే వ్యక్తి ద్వారా విజయనగరంకు చెందిన జీఎస్‌ఎల్ ఫౌండేషన్ మనీ సర్క్యులేషన్‌కి చెందిన దాంట్లో సభ్యునిగా చేరారు. జీఎస్‌ఎన్ ఫౌండేషన్‌లో ముందుగా రూ.2వేలు కడితే 45 రోజుల తర్వాత కట్టిన డబ్బులు మొత్తం తిరిగి ఇచ్చి ప్రతి నెలా రూ.1000 చొప్పున ఆరు నెలలు ఇచ్చేవారు. రవి తన ఊర్లో ఉన్న వారితో జీఎస్‌ఎన్ ఫౌండేషన్‌లో పెద్ద ఎత్తున డబ్బులు కట్టించారు. రవి సేకరించిన డబ్బు తిరుపతి రావుకు పంపగా తిరుపతిరావు ప్రతినెలా రవికి, సభ్యులకు తిరిగి డబ్బులు చెల్లించేవాడు. అయితే మూడు నెలల నుంచి ఫౌండేషన్ తరపున తిరుపతిరావు డబ్బులు చెల్లించకపోవడంతో రవిని గ్రామస్తులు, చుట్టుపక్కల గ్రామాల సభ్యులు డబ్బుల గురించి అడిగారు. ఈ విషయం బయట తెలియడంతో శంకర్‌పల్లి మండలానికి చెందిన ప్రధాన పత్రికలు, చిన్న పత్రికల విలేకరుల సైతం వార్తలు రాస్తామని రవిని బెదిరించారు. తమకు రూ.20లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రవి తన భార్య పుస్తెల తాడు తాకట్టు పెట్టి రూ.2.50 లక్షలు తెచ్చి విలేకరులకు ఇచ్చాడు. శంకర్‌పల్లి గ్రామానికి చెందిన హౌంగార్డు నాగరాజు భార్య మణి కూడా రవి ద్వారా డబ్బులు పెట్టింది. వారు కూడా డబ్బుల కోసం రవిని ఒత్తిడి చేశారు. దాంతో వారికి కొంత డబ్బు చెల్లించాడు. మిగతా డబ్బుల గురించి రవిని ఒత్తిడి చేశారు. వారి బాధలు తట్టుకోలేక రవి తన ముగ్గురు పిల్లలను చంపి, అతనూ ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన పోలీసులు కేసుతో సంబంధం ఉన్న విలేకరులు శ్రీనివాస్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్, హౌం గార్డు అల్లూరి రాజు అలియాస్ నాగరాజును అరెస్టు చేశారు. జీఎస్‌ఎన్ ఫౌండేషన్ తిరుపతిరావు, శ్రీనివాస్, శ్రీనివాస్, వడ్డే మహేష్, మనీలా రామకృష్ణ పరారీలో ఉన్నారు.

# బ్యాంకులపై భారీగా పెరుగుతున్న ఫిర్యాదులు



బిజినెస్ : దేశంలో బ్యాంకింగ్ సేవలపై వినియోగదారుల నుంచి ఫిర్యాదులు క్రమంగా పెరుగుతున్నాయి. 2023 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) తాజా గణాంకాల ప్రకారం గత రెండు ఆర్థిక సంవత్సరాల కంటే ఫిర్యాదులు గణనీయంగా పెరిగాయి. గతేడాది ఆర్‌బీఐ ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్‌మన్ స్కీమ్ కింద వచ్చిన ఫిర్యాదులు 68.2 శాతం పెరిగాయి. సంఖ్యా పరంగా 7,03,000కి ఫిర్యాదులు చేరాయి. అంతకుముందు 2020-21లో ఫిర్యాదులు 15.7 శాతం పెరగ్గా, 2021-22లో 9.4 శాతం పెరుగుదల నమోదైంది. కానీ ఈసారి ఫిర్యాదులు భారీగా పెరిగాయి. వినియోగదారులకు బ్యాంకింగ్ సమస్యల గురించి తెలిసేందుకు ఆర్‌బీఐ చేపట్టిన అవగాహన కార్యక్రమాలు, అందుకు అవసరమైన ప్రక్రియను మరింత సులభతరం చేయడం వల్లనే ఫిర్యాదులు అత్యధికంగా పెరిగాయి. గతంలో కంటే ఇప్పుడు బ్యాంకింగ్ సమస్యలను, ఫిర్యాదులను ఆర్‌బీఐ అంబుడ్స్‌మన్‌కు సులభంగా చేర్చవచ్చు.

ఎలాంటి ఫిర్యాదులు ఎక్కువంటే..

మొబైల్/ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్‌కు సంబంధించి మొత్తం బ్యాంకులు, నాన్-బ్యాంక్ పేమెంట్స్ సిస్టమ్‌లపై వచ్చిన ఫిర్యాదుల సంఖ్య ఎక్కువగా ఉన్నాయి. ఇదే సమయంలో ఎన్‌బీఎఫ్‌సీలపై నిబంధనలకు సంబంధించిన ఫిర్యాదులు మొత్తం జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాయి. మొత్తం ఫిర్యాదుల్లో గణనీయమైన భాగం అంటే 57.48 శాతం పరస్పర సహకారం, రాజీ, మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించబడ్డాయి. మిగిలిన ఫిర్యాదులు రిజెక్ట్ చేయబడటం, ఉపసంహరణ, పరిష్కరించబడ్డాయి. చండీగఢ్, ఢిల్లీ, హర్యానా, రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల్లో అంబుడ్స్‌మన్ ఫిర్యాదులు అధికంగా వచ్చాయి. మిజోరాం, నాగాలాండ్, మేఘాలయ, మణిపూర్, అరుణాచల్ ప్రదేశ్‌లలో చాలా తక్కువ ఫిర్యాదులు నమోదయ్యాయి. అంబుడ్స్‌మన్ స్కీమ్ చొరవ కారణంగా పట్టణ, సెమీ-అర్బన్, గ్రామీణ ప్రాంతాల నుంచి ఫిర్యాదులు క్రమంగా పెరుగుతున్నాయి. మొత్తం ఫిర్యాదుల్లో 83.78 శాతం బ్యాంకులపైనే ఉన్నాయి.

సాధారణ ఫిర్యాదులు..

సాధారణ ఫిర్యాదుల్లో మోసపూరిత డిజిటల్ లావాదేవీలు, లావాదేవీల తిరిగి పొందడంలో ఆలస్యం, రుణాల నిబంధనలకు సంబంధించి స్పష్టమైన కమ్యూనికేషన్ లేకపోవడం, పెన్షన్ రిజల్యూషన్ సమస్యలు, మినిమమ్ బ్యాలెన్స్ ఛార్జీలు, నకిలీ ఉత్పత్తుల అమ్మకాలు వంటివి ఉన్నాయి. అలాగే, క్రెడిట్ సమాచారాన్ని అందించడంలో ఆలస్యం, రికవరీ ఏజెంట్లు నియంత్రణ మార్గదర్శకాలను పాటించకపోవడం వంటి ఫిర్యాదులు ఉన్నాయి. ఆర్‌బీఐ అంబుడ్స్‌మన్‌కు అందించ మొత్తం ఫిర్యాదుల్లో 2,34,000 అంబుడ్స్‌మన్ కార్యాలయం నేరుగా నిర్వహించగా, సెంట్రలైజ్‌డ్ రిసీప్ట్, ప్రాసెసింగ్ సెంటర్(సీఆర్‌పీసీ) 4,68,000 ఫిర్యాదులను పరిష్కరించింది. భౌతికంగా అందించ ఫిర్యాదులను సీఆర్‌పీసీ కీలకంగా ఉంటుంది. ఇది ఫిర్యాదుల నిర్వహణ, సామర్థ్యాన్ని మరింత మెరుగుపరుస్తుంది.

# 'పుల్వామా దాడిలో పాకిస్థాన్ హస్తం లేదు'

## కాంగ్రెస్ ఎంపీ వివాదాస్పద వ్యాఖ్యలు.!

కొన్నిరోజుల్లోనే లోకసభ ఎన్నికలకు షెడ్యూల్ ఖరారు చేయనుంది ఎన్నికల సంఘం. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీలన్నీ ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ కు చెందిన ఓ ఎంపి వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం కలకలం రేపింది. పుల్వామా ఉగ్రదాడిలో అమరులైన జవాన్ల త్యాగాన్ని సద్వినియోగం చేసుకుని 2019లో బీజేపీ విజయం సాధించిందని కేరళకు చెందిన కాంగ్రెస్ ఎంపీ ఆంటో ఆంటోనీ అన్నారు. అదే సమయంలో పుల్వామా ఉగ్రదాడిలో పాకిస్థాన్‌కు ఎలాంటి ప్రమేయం లేదని ఆయన వివాదాస్పద ప్రకటన చేశారు. 2019లో జరిగిన పుల్వామా దాడిలో పాకిస్థాన్‌కు ఎలాంటి ప్రమేయం లేదని విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వాన్ని ఉద్దేశించి ఆంటోనీ, దేశాన్ని కాపాడుతూ కష్టతరమైన ప్రాంతాల్లో మోహరించిన సైనికుల త్యాగాలను సద్వినియోగం చేసుకుని గత ఎన్నికల్లో గెలవలేదా? అంటూ ప్రశ్నించారు. కాగా పతనంతిట్ట లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా ఆంటోనీ బరిలోకి దిగారు. 2014 నుంచి ఆయన ఈ స్థానానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. పుల్వామా దాడిపై కాంగ్రెస్ ఎంపీ ఆంటో ఆంటోనీ చేసిన వివాదాస్పద ప్రకటనపై బీజేపీ మండిపడింది. ఆంటోనీ ప్రకటనపై పార్టీ తీవ్రంగా స్పందించి ఆయనపై దేశద్రోహం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేసింది. పుల్వామా ఉగ్రదాడిలో పాకిస్థాన్ పాత్రను కాదనడం ద్వారా కాంగ్రెస్ ఎంపీ దేశాన్ని అవమానించారని కేరళ బీజేపీ అధ్యక్షుడు కే సురేంద్రన్ అన్నారు. ఆంటోనీపై దేశద్రోహం కేసు పెట్టి అరెస్టు చేయాలని అన్నారు.

ఫిబ్రవరి 14, 2019న, జమ్మూ కాశ్మీర్‌లోని శ్రీనగర్-జమ్మూ జాతీయ రహదారిపై పుల్వామాలో ఉగ్రవాదులు CRPF కాన్వాయ్‌ను లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడింది. ఈ ఘటనలో 40 మంది సైనికులు వీరమరణం పొందారు. ఈ దాడిలో పాకిస్థాన్‌తో సంబంధాలున్న ఉగ్రవాద సంస్థ జైషే మహ్మద్ పేరు వెలుగులోకి వచ్చింది. దీనికి ప్రతిగా పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలపై భారత్ కూడా వైమానిక దాడులు చేసింది.



# 'ఉద్యోగ సంఘాల్లో చీలిక తెచ్చే పయత్నం'



హైదరాబాద్ : ఉద్యోగ సంఘాల్లో చీలిక తెచ్చే పయత్నం చేస్తున్నారని కాంగ్రెస్ సర్కారుపై బీఆర్‌ఎస్ నేత ,ఉద్యోగ సంఘాల జే ఏసీ మాజీ చైర్మన్ దేవి ప్రసాద్ అన్నారు.

తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 100 రోజులు కావస్తున్నా ... ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదన్నారు. అనేక హామీలు ఇచ్చి అర చేతిలో వైకుంతం చూపించారని మండిపడ్డారు.

మొన్న జరిగిన కేబినెట్ భేటీలో ఉద్యోగాలకు సంబంధించి చర్చించలేదన్నారు. బీఆర్‌ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఉద్యోగస్తులకు ఒక DA ఇచ్చేందుకు కేబినెట్‌లో నిర్ణయించిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.

ఒకటో తారీఖు జీతాలు ఇస్తున్నామని గొప్పలు చెప్తున్నారని.. కానీ చాలా మందికి ఫస్ట్ నాడు జీతాలు రావడం లేదన్నారు.కొంత మంది ఉద్యోగస్తులకు మాత్రమే ఒకటో తారీఖు నాడు జీతాలు ఇస్తున్నారన్నారు.

రైతులకు కావాల్సిన సౌకర్యాలు కల్పించిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిదే అన్నారు. ఇవాళ రైతుల పరిస్థితి చూస్తుంటే కన్నీళు వస్తున్నాయన్నారు. నాగార్జున సాగర్ ఎడమ కాల్వ కింద పంటలు ఎండిపోతున్నాయన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనపై దృష్టి పెట్టడం లేదని.. సీఎం, మంత్రులు కేసీఆర్‌పై దుమ్మెత్తి పోయడమే పనిగా పెట్టుకున్నారన్నారు. బీఆర్‌ఎస్‌పై కోపం ఉంటే రైతులపై తీర్చుకోకండని రిక్వెస్ట్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా వేళఎకరాలకు సాగునీరు ఇచ్చామన్నారు. మంత్రులు కేసీఆర్‌ను తిట్టడంలో పోటీ పడుతున్నారన్నారు.

తిట్టడం మానేసి తెలంగాణను అబివృద్ధి వైపు తీసుకెళ్లేందుకు పోటీ పడాలని సూచించారు. ఉద్యోగాల సంఘాలకు గౌరవం ఇచ్చిన పార్టీ బీఆర్‌ఎస్ అన్నారు. తాగునీటి విషయం లో బెంగుళూరులాగా హైదరాబాద్ కాకూడదని హై కోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని చాలా సీరియస్‌గా హెచ్చరించిందని తెలిపారు. నీటి సమస్య రాకుండా చూడాలని కోరారు.

ఉద్యోగ సంఘాల్లో చీలిక తెచ్చే ప్రయత్నం చేస్తున్నారని.. ఉద్యోగ సంఘాల్లో మితిమీరిన జోక్యం చేసుకుంటున్నారని ఫైర్ అయ్యారు. తక్షణమే ఉద్యోగులు ఇతర వర్గాల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పార్లమెంటు ఎన్నికల్లో ఎవరిని గెలిపించాలో నిర్ణయించేది ప్రజలని.. కాంగ్రెస్ నేతలు కాదన్నారు. పార్లమెంటు ఎన్నికల కోడ్ రాకముందే సీఎం రేవంత్ ఉద్యోగుల డీఏ ఇతర సమస్యలపై స్పందించాలన్నారు.

## ఏ పాము అయినా 500 సంవత్సరాలు జీవించగలదా..

# నాగు పాము జీవితకాలం ఎంత..?



ప్రపంచంలోని అత్యంత ప్రమాదకరమైన జీవుల్లో పాము ఒకటి.. కొన్ని పాములు చాలా ప్రమాదకరమైనవి... అవి కొన్ని సెకన్లలో మనిషిని చంపగలవు. ఇక చాలా రకాల పాములు మనుషులకు భయపడతాయి. మరోవైపు పాముల గురించి చాలా అపోహలు ఉన్నాయి. వీటిలో ఒకటి దాని వయసుకు సంబంధించింది. పాములు 500 లేదా 1000 సంవత్సరాలు జీవించగలవని కొందరు వాదిస్తుంటారు.. అయితే ఈ వాదనలో నిజమెంత.. ఆ వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం. పాము వయస్సు తెలుసుకునే ముందు.. దాని జీవిత చక్రం గురించి తెలుసుకుందాం. పాము జీవిత చక్రం ప్రధానంగా 3 దశలుగా విభజించబడింది. మొదటి దశ గుడ్డు. ఆడ పాము ఒకేసారి 10 నుంచి 15 గుడ్లు పెట్టి పొదిగే వరకు వాటిని కాపాడుతుంది. గుడ్లు పెట్టకుండా నేరుగా పిల్లలకు జన్మనిచ్చే కొన్ని రకాల పాములు కూడా ఉన్నాయి. ఇక రెండవ దశ గుడ్లు నుంచి పిల్లలు బయటకు రావడం. సాధారణంగా పాము పిల్లలు 50 నుంచి 55 రోజుల్లో గుడ్ల నుంచి బయటకు వస్తాయి. 40 రోజుల్లో పిల్లలు బయటకు వచ్చే కొన్ని జాతులు ఉన్నాయి. మరికొన్ని రకాల పాములైతే 70 రోజులు కూడా పడుతుంది. గుడ్డు నుండి బయటకు వచ్చిన తర్వాత, ఆడ పాము వాటి గురించి ప్రత్యేకంగా ఆందోళన చెందదు. సపోల్స్ చిన్న కీటకాలను తినడం ద్వారా పాములు జీవిస్తాయి. వాటి శరీర పరిమాణం సంవత్సరానికి దాదాపు నాలుగు రెట్లు పెరుగుతుంది. మూడవ దశ వయోజన లేదా పరిణతి చెందుతోంది. ఇది వివిధ జాతులపై ఆధారపడి ఉంటుంది. కొన్ని పాములు 2 సంవత్సరాలలో మరియు కొన్ని 4 సంవత్సరాలలో పెద్దవిగా మారతాయి. ఒకసారి పెద్దలయ్యాక, పాములు సంవత్సరానికి కనీసం రెండుసార్లు తమ చర్మాన్ని తొలగిస్తాయి. సొంతంగా వేటాడటం నేర్చుకుంటాయి. కొన్ని జాతుల పాములు ఇతర జాతుల పాములను కూడా తమ ఆహారంగా చేసుకుంటాయి. అసలు విషయానికి వస్తే.. పాము జీవితకాలం ఎంత. నిపుణుల అభిప్రాయం ప్రకారం పాము వయస్సు దాని జాతిపై ఆధారపడి ఉంటుంది. కొన్ని రకాల పాముల జీవితకాలం తక్కువగా.. మరికొన్ని



రకాల పాముల జీవితకాలం ఎక్కువగా ఉంటుంది. వాటి ఆహారం, జన్యుశాస్త్రం మరియు జీవావరణ శాస్త్రం వంటి అంశాలు పాము జీవితకాలంలో చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. చాలా రకాల పాముల సగటు వయస్సు 8-10 సంవత్సరాలు. వన్ఎర్త్‌లో ఇచ్చిన సమాచారం ప్రకారం.. అడవిలో నివసించే పాము యొక్క జీవితకాలం దాదాపు జూలో లేదా బందీగా ఉంచబడిన పాముతో పోలిస్తే దాదాపు సగం ఉంటుంది.. ఎందుకంటే అడవిలో అవి పలు రకాల ప్రమాదాలను



ఎదుర్కోవలసి ఉంటుంది. ఉదాహరణకు ఇతర అడవి జంతువులు, ఎలుకలు, ముంగిస మొదలైనవి. ఇక బోవా కన్‌స్ట్రిక్టర్ లేదా పెద్ద పైథాన్ ఎక్కువ కాలం జీవించే జాతి. అవి దాదాపు 40 సంవత్సరాల వరకు జీవించగలవు. ఇది ప్రపంచంలోనే అత్యంత పొడవైన పాములలో ఒకటి. ప్రపంచంలో కనిపించే అన్ని రకాల పాములలో కోబ్రా స్నేక్ అత్యంత ప్రముఖమైనది. విషపూరిత నాగుపాములు భారతదేశంలో కూడా కనిపిస్తాయి. నాగుపాము వయస్సు సాధారణంగా 25-30 సంవత్సరాల మధ్య ఉంటుంది. జూలో లేదా బందిఖానాలో ఉంచినట్లయితే.. వాటి వయస్సు 35-40 సంవత్సరాల వరకు ఉంటుంది. క్రైట్ భారతదేశంలో కూడా కనుగొనబడింది, దీని వయస్సు 10-15 సంవత్సరాల మధ్య ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా 3789 జాతుల పాములు ఉన్నాయి. అంతే కాకుండా వాటి సంఖ్య పెరుగుతూ ఉంది. ఎందుకంటే శాస్త్రవేత్తలు నిరంతరం కొత్త జాతుల పాములను కనుగొంటారు. శాస్త్రవేత్తల ప్రకారం, మొత్తం పాము జాతులలో.. 600 జాతులు మాత్రమే విషపూరితమైనవి. మిగిలినవి విషపూరితం కానివి అని చెపుతున్నారు. ప్రపంచంలోని అన్ని రకాల పాములలో, 70 జాతులు మాత్రమే సముద్రంలో నివసిస్తాయి. చాలా సముద్రం లేదా నీటి పాములు భూమిపై జీవించలేవు, నీటిలో మరియు భూమిపై జీవించగల క్రైట్ మాత్రమే దీనికి మినహాయింపు.

## బోయింగ్ డేంజర్ బెల్స్.. మరిన్ని విమానాల్లో లూజ్ బోల్ట్‌ల గుర్తింపు



బోయింగ్ 737 మ్యాక్స్ రకం విమానాలు ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. గతంలో వరుస ప్రమాదాలతో భయపెట్టాయి.. ఇప్పుడు సాంకేతిక సమస్యలతో ఆందోళన కలిగిస్తున్నాయి. తాజాగా అమెరికాలోని యునైటెడ్ ఎయిర్‌లైన్స్ సంస్థ తమ బోయింగ్ విమానాల్లో తనిఖీలు చేపట్టింది. 10 విమానాల్లో బోల్టులు వదులుగా ఉన్నట్లు తెలుస్తోంది. అమెరికాలో 737 మ్యాక్స్ మోడల్ వాడుతున్న రెండు సంస్థల్లో ఇది కూడా ఒకటి. "శనివారం నుంచి మా విమానాల్లో తనిఖీలు చేస్తున్నాం. డోర్ ప్లగ్‌లు బిగించే సమయంలో తలెత్తిన సమస్యలు ఇంకా ఉన్నట్లు గుర్తించాం" అని ఆ ఎయిర్‌లైన్స్ పేర్కొంది. అలాస్కా ఎయిర్‌లైన్స్ తనిఖీల్లోనూ ఇలాంటి లోపాలను గుర్తించినట్లు తెలుస్తోంది. యునైటెడ్ ఎయిర్‌లైన్స్ ప్రకటనతో 737 మ్యాక్స్‌పై ఆందోళనలు మరింత పెరిగాయి. తనిఖీలపై మార్గదర్శకాలను తయారు చేసేందుకు బోయింగ్-అమెరికా ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ మధ్య చర్చలు జరుగుతున్నాయి. ఇప్పటికే కొన్ని మార్గదర్శకాలను బోయింగ్ ఎఫ్ఏఏ వద్దకు పంపింది. 'మ్యాక్స్'లను వాడుతున్న ఎయిర్‌లైన్స్‌తో తాము టచ్‌లో ఉన్నామని తెలిపింది. అలాస్కా ఎయిర్‌లైన్స్ ప్రస్తుత పరిణామాలపై స్పందిస్తూ.. తుది మార్గదర్శకాల కోసం ఎదురు చూస్తున్నట్లు వెల్లడించింది. 737మ్యాక్స్ విమానాల్లో ఎమర్జెన్సీ ఎగ్జిట్‌ను రీప్లేస్ చేసేందుకు వీలుగా డోర్‌ప్లగ్ ప్యానళ్లను అమర్చుతున్నారు. చాలా మంది ఆపరేటర్లు పల్చటి వెర్షన్‌లను వాడుతున్నారు. వీటిని రెండు దశల్లో బిగిస్తారు. తొలుత విడిభాగాల సరఫరాదారు స్పిరిట్ ఏరోసిస్టమ్స్ తాత్కాలికంగా అమర్చగా.. ఆ తర్వాత మిగిలిన పనిని బోయింగ్ పూర్తి చేస్తోంది.

## సూక్ష్మసేద్యం లక్ష్యం ప్రశ్నార్థకం

చిత్తూరు:పరికరాలు అందజేయలేమని డ్రిప్ కంపెనీలు చేతులెత్తేశాయి.. డీడీలు సమర్పించి పరికరాలకు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న రైతులకు ఇక ఎదురుచూపులు తప్పవు.. అసలు ఎప్పుడిస్తారో తెలియని పరిస్థితి.. అర్హులైన లబ్ధిదారుల నుంచి డీడీలను కంపెనీలు తీసుకోవడం నిలిపేశాయి.. ఇదీ జిల్లాలో సూక్ష్మసేద్యం పథకం అమలు దుస్థితి. జిల్లాలో వ్యవసాయమే ప్రధాన జీవనాధారం. జిల్లా ఉద్యాన పంటల సాగుకు ప్రసిద్ధి. పశ్చిమ ప్రాంత మండలాల్లో కూరగాయలు, పండ్లు, పూలతోటలు విస్తారంగా సాగు చేస్తారు. ఎలాంటి జీవ నదులు లేవు. బోరు నీరే సాగుకు ప్రధాన నీటి వనరు. సకాలంలో వర్షాలు కురిస్తేనే పంటల సాగు. వర్షాభావం ఏర్పడితే లేనట్లే. ఈ పరిస్థితుల్లో రైతులు బిందు, తుంపర్ల సేద్యం వైపు ఆసక్తి కనబరిచి బిందుసేద్యంలో ఆదర్శంగా నిలుస్తున్నారు. తెదేపా పాలనలో దేశంలోనే రెండో స్థానం..: తెదేపా ప్రభుత్వ పాలనలో బిందు, తుంపర్ల సేద్యంలో జిల్లా దేశంలోనే రెండో స్థానంలో నిలిచి పురస్కారం కైవసం చేసుకుంది. ఇంతటి ప్రాధాన్యంగల పథకం అమలులో వైకాపా ప్రభుత్వం చేతులెత్తేసింది. నాలుగేళ్లలో పథకం అమలు ప్రకటనలకే పరిమితమైంది. నాలుగు నెలల్లో ఆర్థిక సంవత్సరం ముగియనుండగా ఆలోగా ఫిబ్రవరిలో సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశాలు ఉన్నాయి. బిందు సేద్యం రాయితీలకు అన్నదాతలు పడరానిపాట్లు పడుతున్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ నుంచి పరికరాల అమర్చేవరకు లబ్ధిదారులకు అవస్థలు తప్పడం లేదు.

## పావురాలతో ఎంత ప్రమాదమో తెలుసా..?

# మీ ఊపిరితిత్తులను శాశ్వతంగా దెబ్బతీస్తాయి..!


ఇంటి పైకప్పు లేదా కిటికీలపై పావురాలు విశ్రాంతి తీసుకోవడం ప్రతి ఒక్కరూ చూసే ఉంటారు. చాలా మంది ఇళ్లలో ఇలాంటిది జరుగుతుంది. కొంతమంది పక్షి ప్రేమికులు వాటిని తమ ఇళ్లలో కూడా పెంచుకుంటారు. అయితే పావురం రెట్టలు మీ ఊపిరితిత్తులకు ప్రమాదకరమని మీకు తెలుసా? అవును, పక్షి రెట్టల్లో ఉండే ఫంగస్ వల్ల బర్డ్ ఫ్యాన్సియర్స్ లంగ్ అనే ఒక రకమైన హైపర్సెన్సిటివిటీ న్యుమోనైటిస్ వంటి వ్యాధులు వస్తాయని, ఇది ఊపిరితిత్తులను పూర్తిగా దెబ్బతీస్తుందని వైద్యులు చెబుతున్నారు. ఢిల్లీకి చెందిన ప్రముఖ పల్మోనాలజిస్ట్ డాక్టర్ ఒకరు మాట్లాడుతూ పక్షి ప్రేమికులకు ఎక్కువగా ఊపిరితిత్తుల మార్పిడి అవసరం పడుతుందన్నారు.. ఎందుకంటే ఇటీవల ముంబైలో ఇద్దరు పక్షి ప్రేమికులకు ఊపిరితిత్తులు అమర్చినట్టుగా చెప్పారు..ఇందుకు కారణంగా శ్వాసకోశ వ్యాధులు దుష్ప్రభావం కావచ్చునని వైద్యులు విశ్వసిస్తున్నారు. అయితే నగరాల్లో పావురాలు ఎక్కువగా ఉండే కాలనీల్లో ప్రజలకు ఊపిరితిత్తుల సమస్యలు అధికంగా ఉన్నాయని చెప్పారు. బాధితుల్లో ఊపిరి ఆడకపోవడం, తీవ్రమైన ఫైబ్రోసిస్ వంటి సమస్యలు తలెత్తున్నాయని తెలిపారు. పక్షి రెట్టలో ఆస్పెర్‌గిల్లస్ వంటి శిలీంధ్రాలు ఉంటాయి. ఇది బలహీనమైన రోగనిరోధక శక్తి, ఏదైన శ్వాస సంబంధిత వ్యాధులతో బాధ పడుతున్న వారిని మరింత అనారోగ్యానికి గురి చేస్తుంది. పావురాలు ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో వాటి రెట్ట కారణంగా.. "ఫంగస్ గాలిలో వ్యాపిస్తుంది.. అక్కడ గాలి పీల్చిన ప్రజల్లో హిస్టోప్లాస్మోసిస్‌కు కారణమవుతుంది. ఇది మధ్యంతర ఊపిరితిత్తుల వ్యాధి, పల్మనరీ ఫైబ్రోసిస్‌కు దారి తీస్తుంది. హిస్టోప్లాస్మోసిస్ అనేది పక్షి రెట్టలలో కనిపించే ఒక ఇన్ఫెక్షన్." ఇది ఫంగస్ బీజాంశాలలో శ్వాస తీసుకోవడం వల్ల వస్తుంది. అన్నింటిలో మొదటగా మీ ఇంటి దగ్గర పావురాలు గూళ్లు పెట్టకుండా చూసుకోండి. పావురాలు లోపలికి రాకుండా కిటికీలు, తలుపులను కవర్ చేయండి. మీ ఇంటి చుట్టుపక్కల పావురాలు ఎక్కువగా ఉంటే తప్పకుండా మాస్క్‌ను జాగ్రత్తగా వాడండి. శరీరంలో ఏవైనా లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించండి. పావురం రెట్టలతో సంబంధం ఉన్న ప్రమాదాలను విస్మరించడం హానికరం అని ఎల్లప్పుడూ గుర్తుంచుకోండి. ఊపిరితిత్తుల వ్యాధి ఊపిరితిత్తులలో గాయాలకు



కారణమవుతుంది. ఇది ఒక వ్యక్తి శ్వాసక్రియ సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తుంది. రక్త ప్రసరణలోకి తగినంత ఆక్సిజన్ అందకుండా చేస్తుంది. కోవిడ్ అనంతరం కోలుకున్న వారిలో ఒక సంవత్సరం తర్వాత కూడా శ్వాసకోశ సంబంధిత ఫిర్యాదులు ఉంటున్నాయని వైద్యులు చెబుతున్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే వ్యాయామం ముఖ్యమని చెప్పారు.

# 50 ఏళ్ల తర్వాత.. జాబిల్లిపైకి అమెరికా ల్యాండర్..

వాషింగ్టన్: చందమామపైకి మరోసారి మానవయాత్ర చేపట్టేందుకు అమెరికా సన్నద్ధమవుతోంది. ఈ ఏడాది చివర్లో నాసా.. ఆర్టెమిస్-2 ప్రయోగం చేపట్టనుంది. సన్నాహాల్లో భాగంగా మరో కీలక మిషన్‌ను నిర్వహించింది. సోమవారం తెల్లవారుజామున లూనార్ ల్యాండర్‌ను ప్రయోగించింది. జాబిల్లిపైకి అగ్రరాజ్యం ల్యాండర్‌ను పంపించడం దాదాపు 50 ఏళ్ల తర్వాత మళ్లీ ఇప్పుడే. ఈ ల్యాండర్‌ను ఓ ప్రైవేటు కంపెనీ అభివృద్ధి చేయడం విశేషం. ఆస్ట్రోబోటిక్ టెక్నాలజీస్ సంస్థ రూపొందించిన పెరిగ్రీన్ ల్యాండర్‌ను నేడు విజయవంతంగా ప్రయోగించారు. ఫ్లోరిడాలోని ప్రయోగ కేంద్రం నుంచి యునైటెడ్ లాంచ్ అలయన్స్‌కు చెందిన 'వల్కన్' రాకెట్ ఈ ల్యాండర్‌ను తీసుకొని నింగిలోకి దూసుకెళ్లింది. అన్ని సజావుగా జరిగితే.. ఫిబ్రవరి 23న ఇది జాబిల్లి ఉపరితలంపై దిగనుంది. అంతరిక్ష రేసులో ప్రైవేటు రంగ భాగస్వామ్యాన్ని మరింత విస్తృతం చేసే దిశగా నాసా కీలక చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలోనే సొంతంగా లూనార్ ల్యాండర్స్‌ను అభివృద్ధి చేసేందుకు ఇటీవల రెండు కంపెనీలకు కాంట్రాక్టులిచ్చింది. పెరిగ్రీన్ ల్యాండర్ కోసం 108 మిలియన్ డాలర్లకు ఆస్ట్రోబోటిక్‌తో కాంట్రాక్ట్ కుదుర్చుకుంది. 1969లో అపోలో 11 రాకెట్‌లో వెళ్లిన నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్, బజ్ ఆల్డ్రిన్, మైఖేల్ కాలిన్స్ జాబిల్లికిపై అడుగుపెట్టారు. ఆ తర్వాత 1972 వరకు ఆరుసార్లు మానవసహిత జాబిల్లి యాత్రలు, పలు సార్లు మెషిన్ ల్యాండర్లను నాసా పంపించింది. ఈ ఏడాది చివర్లో ఆర్టెమిస్-2 ప్రయోగంతో మరో నలుగురు వ్యోమగాములను చంద్రుడిపైకి పంపించేందుకు సన్నాహాలు చేస్తోంది. తాజాగా ప్రయోగించిన పెరిగ్రీన్ ల్యాండర్ పలు సైంటిఫిక్ పరికరాలను మోసుకెళ్లింది. జాబిల్లి ఉపరితలంపై ఇవి అధ్యయనం చేసి ఆ సమాచారాన్ని నాసాకు పంపించనున్నాయి. ఆర్టెమిస్-2 మిషన్‌కు ఇది కీలకం కానుంది. చంద్రుడిపై అడుగుపెట్టే తొలి ప్రైవేటు కంపెనీగా అవతరించాలని ఆస్ట్రోబోటిక్ లక్ష్యంగా పెట్టుకుంది. అయితే, అంతకంటే ముందుగానే మరో కంపెనీ ఈ ఘనత సాధించే అవకాశాలు కన్పిస్తున్నాయి. హ్యూస్టన్‌కు చెందిన ఇంట్యూటివ్ మెషిన్స్ కంపెనీ త్వరలోనే ల్యాండర్ ప్రయోగాన్ని చేపట్టనుంది. దీన్ని చంద్రుడిపైకి నేరుగా వెళ్లే మార్గంలో పంపించనున్నారు. తాజాగా ప్రయోగించిన పెరిగ్రీన్ ల్యాండర్ మాత్రం కక్ష్యలన్నీ తిరుగుతూ జాబిల్లిని చేరనుంది.



ఇంట్యూటివ్ మెషిన్స్ తయారు చేసిన నోవా-సి ల్యాండర్‌ను వచ్చే నెల ఆరంభంలో స్పేస్ఎక్స్ రాకెట్ తీసుకెళ్లనుంది. వారం రోజుల్లోనే చంద్రుడిపైకి అడుగుపెట్టేలా దీన్ని ప్రయోగించనున్నారు. చంద్రయాన్-3 ప్రయోగంతో జాబిల్లి దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టిన తొలి దేశంగా భారత్ అవతరించిన విషయం తెలిసిందే. చంద్రుడిపై కాలుమోపిన నాలుగో దేశంగానూ నిలిచింది. అంతకుముందు అమెరికా, రష్యా, చైనా ఈ ఘనత సాధించాయి.

## రాజన్న క్షేత్రానికి సమ్మక్క సారలమ్మ భక్తుల తాకిడి

వేములవాడ, : సమ్మక్క, సారలమ్మ మహా జాతరకు వెళ్లే భక్తులు ముందుగా దక్షిణ కాశీగా పేరొందిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడలోని శ్రీరాజరాజేశ్వరస్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకొని వెళ్లడం ఆనవాయితీగా ఉంది. ఇప్పటి నుంచే రాజన్న దర్శనానికి భక్తులు భారీగా తరలి వస్తున్నారు. సోమవారం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో తరలి రావడంతో రాజన్న క్షేత్రం భక్తజన సంద్రంగా మారింది. స్వామివారిని 50 వేల మంది పైగా దర్శించుకున్నారు. ముఖ్యంగా వరంగల్ జిల్లా ప్రాంతం వైపు నుంచి ఎక్కువ సంఖ్యలో తరలి వచ్చారు. ఆలయ పరిసరాలు, ధర్మగుండం భక్తులతో నిండిపోయాయి. ఆలయ పరిసరాల రోడ్డు, వీఐపీ రోడ్డు, పార్కింగ్ స్థలం రోడ్లు భక్తుల వాహనాలతో సందడిగా మారాయి. పార్కింగ్ స్థలం పెద్ద ఎత్తున వచ్చిన భక్తుల వాహనాలతో నిండిపోయి జాతరను తలపించింది. స్వామివారి దర్శనానికి తెల్లవారుజాము నుంచే క్యూలైన్లలో బారులు తీరారు.

## ఆరోగ్య బీమాను సకాలంలో పునరుద్ధరించట్లేదా?

# ఈ ప్రయోజనాలు కోల్పోతారు!



ఆరోగ్య బీమా పాలసీని సకాలంలో పునరుద్ధరించాలి. అప్పుడే వయసు లేదా మారుతున్న ఆరోగ్య స్థితితో సంబంధం లేకుండా నిరంతర కవరేజీని పొందొచ్చు. పాలసీ అమల్లోకి రావడానికి ముందు ఉండే నిరీక్షణ వ్యవధి కూడా ఆలస్యం కాకుండా ముగుస్తుంది. వయసు, ఆరోగ్య సమస్యలు, జీవనశైలి అలవాట్ల కారణంగా క్లెయిం తిరస్కరణకు గురయ్యే ప్రమాదమూ ఉండదు. అనారోగ్య సమస్యలు చెప్పిరావు. ఎప్పుడు ఏం జరుగుతుందో ఎవరూ ఊహించలేరు. ఆరోగ్య బీమా పాలసీని సకాలంలో పునరుద్ధరించకపోతే.. సరిగ్గా అదే సమయంలో ఏదైనా జబ్బు చేస్తే ఇబ్బందులు తప్పవు. వైద్య ఖర్చులు అంతకంతకూ పెరుగుతున్న నేపథ్యంలో ఆర్థికంగా గడ్డుకాలం ఎదుర్కోవాల్సి రావొచ్చు. ఈ దుస్థితి తలెత్తకుండా ఉండాలంటే ఎప్పటికప్పుడు పాలసీని పునరుద్ధరించాలి. పాలసీ తీసుకున్న వెంటనే అది అమల్లోకి రాదు. కొంతకాలం వేచి చూడాలి. ఈ గడువునే నిరీక్షణ వ్యవధి అంటారు. ఇది 30 నుంచి 90 రోజుల వరకు ఉంటుంది. కొన్ని తీవ్రమైన జబ్బులకు 4-5 ఏళ్లూ ఉండే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో పాలసీ పునరుద్ధరణ సకాలంలో లేకపోతే.. ఈ గడువు పొడిగిస్తూ ఉంటారు. ఫలితంగా అత్యవసర సమయంలో మీకు పాలసీ ఉపయోగపడకపోవచ్చు. కొన్ని బీమా సంస్థలు సకాలంలో పాలసీని పునరుద్ధరించని వారి నుంచి అధిక రుసుము వసూలు చేస్తాయి. ఒక్కోసారి మళ్లీ వైద్య పరీక్షలు చేసుకోవాల్సి రావొచ్చు.

## మాల్దీవుల వివాదం వేళ..

# బయటపడిన చైనా వక్రబుద్ధి

బీజింగ్: భారత ప్రధాని మోదీ , లక్షద్వీప్ పరిసరాలపై మాల్దీవుల మంత్రులు, ఎంపీలు చేసిన వ్యాఖ్యలతో ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన విభేదాలు నెలకొన్న విషయం తెలిసిందే. దీనిపై చైనా స్పందిస్తూ మరోసారి తన వక్రబుద్ధిని చాటుకుంది. మాల్దీవులకు మరింత దగ్గరయ్యేందుకు ప్రయత్నిస్తున్న డ్రాగన్... భారత్ మరింత విశాల దృక్పథంతో ఆలోచించాలంటూ నోరు పారేసుకుంది. ఈ మేరకు చైనా అధికారిక పత్రిక గ్లోబల్ టైమ్స్ సంపాదకీయాన్ని ప్రచురించింది.

"మాల్దీవులను మేం ఎప్పటికీ సమాన భాగస్వామిగా పరిగణిస్తాం. దాని సార్వభౌమత్వాన్ని గౌరవిస్తాం. భారత్, చైనా మధ్య ఘర్షణల కారణంగా దిల్లీకి దూరంగా ఉండాలని మాల్దీవులకు ఎన్నడూ చెప్పలేదు. ఈ ద్వీప దేశానికి భారత్ నుంచి వచ్చే సహకారాన్ని ముప్పుగా భావించలేదు. దక్షిణాసియాలో కొన్ని దేశాలతో దిల్లీ సంబంధాలు దెబ్బతిన్నాయి. దానికి చైనాను నిందించడం మాని.. భారత్ మరింత విశాల దృక్పథంతో విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాలి" అని



కథనంలో డ్రాగన్ తన అక్కసు వెళ్లగక్కింది. కాగా.. మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు చైనాలో పర్యటిస్తున్న వేళ.. ఈ కథనం రావడం గమనార్హం. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ ఆహ్వానం మేరకు ఆయన తన సతీమణితో కలిసి బీజింగ్ చేరుకున్నారు. ఆయనకు డ్రాగన్ అనుకూలమైన వ్యక్తిగా పేరుంది.

## అంజీరను పాలలో కలుపుకుని తింటే కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఇవే



అంజీర పండును పాలులో కలుపుకుని తింటుంటే బలహీనతను తొలగిస్తుంది. రాత్రిపూట పాలతో ఉడకబెట్టిన అంజీర పండ్లను తింటే శరీరానికి ఎంతో మేలు జరుగుతుంది. పాలతో అంజీరను తీసుకుంటే కలిగే ప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందాము. అంజీర పండ్లను పాలతో కలిపి తీసుకుంటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అంజీర పాలు రక్తపోటును తగ్గిస్తాయి, హృదయ స్పందనను నియంత్రిస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు, మినరల్స్ అత్తి పండ్లలో పుష్కలంగా లభిస్తాయి. అంజీర పాలు తీసుకుంటే చర్మం ఆరోగ్యంగా, తేమగా ఉంటుంది. అంజీర పాలు శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి. రాత్రిపూట పాలతో అంజీర పండ్లను తీసుకుంటే మలబద్ధకం నయమవుతుంది. అంజీర పాలులో అధిక మొత్తంలో ఇనుము ఉంటుంది, ఇది రక్తహీనతను తొలగిస్తుంది.

## రేగు పండ్లతో బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు..




రేగు పండ్లలో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. మన తెలుగు రాష్ట్రాల్లో ఎక్కువగా రేగు పండ్లను తింటారు. వీటితో పచ్చడి కూడా పెట్టుకుంటారు. ఆయుర్వేదంలో ఈ చెట్టు బెరడును ఉపయోగించి చేసే కషాయాన్ని మలబద్ధకం నివారణకు ఉపయోగిస్తారు. రేగు ఆకులను నూరి పండ్ల మీద రాస్తే త్వరగా నయం అవుతాయి. కడుపులో మంటను తగ్గించి జీర్ణక్రియ సక్రమంగా జరిగేలా జీర్ణక్రియను ప్రోత్సహిస్తాయి. బరువు పెరగడంలో, కండరాలకు బలాన్ని ఇవ్వటంలో, శారీరక శక్తినివ్వడంలో ఎంతగానో ఉపయోగపడతాయి. కాలేయ పనితీరు బాగా చురుకుగా ఉండటానికి చైనీయులు రేగి పండ్ల టానిక్ ని ఉపయోగిస్తారు. రక్తాన్ని శుభ్రం చేస్తుంది. ఆకలి లేమి, రక్తహీనత, నీరసం, గొంతునొప్పి వంటి సమస్యలకు ఉపశమనం కలిగిస్తుంది.

## థైరాయిడ్ ఉన్నవారు వైట్ రైస్ తినొచ్చా ?

# నిపుణుల సలహా ఏంటి?

థైరాయిడ్.. శరీరంలో హార్మోన్ల ఇన్ బ్యాలెన్స్ కారణంగా వచ్చే వ్యాధి ఇది. థైరాయిడ్ ఫలానా వయసు వారికే వస్తుందని, ఫలానా వ్యక్తులకే వస్తుందనేం లేదు. పిల్లల నుంచి పెద్దల వరకూ.. బక్కగా ఉన్నోళ్ల నుంచి లావుగా ఉన్నవారి వరకూ ఎవరికైనా వస్తుంది. థైరాయిడ్ బాధితులు రోజురోజుకూ పెరిగిపోతున్నారు. ఇందులో రెండు రకాల థైరాయిడ్స్ ఉన్నాయి. హైపో, హైపర్. థైరాయిడ్ వల్ల లావుగా అవుతారు.. అలాగే బక్కగా కూడా అవుతారు. థైరాయిడ్ ఉన్నవారు ఖచ్చితమైన డైట్ ను పాటించాలని నిపుణులు చెబుతుంటారు. మరి థైరాయిడ్ ఉన్నవారు అన్నం తినొచ్చా ? తినకూడదా ? తింటే ఏమవుతుంది ? దీని గురించి నిపుణులు ఏం చెప్పారో తెలుసుకుందాం. అన్నంలో క్యాలరీలు ఎక్కువగా ఉంటాయని, షుగర్ స్థాయిలు పెరుగుతాయని చెబుతుంటారు. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. థైరాయిడ్ వ్యాధిగ్రస్తులు అన్నం అస్సలు తినకూడదు. వైట్ రైస్ కు బదులుగా బ్రౌన్ రైస్ తినాలి. ఎందుకంటే.. బియ్యంలో ఉండే గ్లూటెన్ అనేది థైరాయిడ్ కు హానికరం. ఇది శరీరంలోని యాంటీ బాడీలను తగ్గించే ప్రొటీన్. థైరాక్సిన్ హార్మోన్ తో సమస్యలను కలిగిస్తుంది. అంతేకాదు.. బియ్యంలో కార్బోహైడ్రేట్లు, కేలరీలు ఎక్కువగా ఉంటాయి. అన్నం తినడం వల్ల మెటబాలిక్ సింద్రోమ్, థైరాయిడ్, టైప్ 2 డయాబెటీస్ తో పాటు.. స్ట్రోక్ కూడా వచ్చే ప్రమాదం ఉందని



నిపుణులు హెచ్చరిస్తున్నారు. థైరాయిడ్ ఉన్నవారు అన్నం ఎక్కువగా తింటే బరువు పెరుగుతారట. రోటీలో ఉండే కాల్షియం, ఫాస్పరస్, ఐరన్, పొటాషియం వంటి ఖనిజాలు బియ్యంలో తక్కువగా ఉంటాయి. అలాగే సూక్ష్మపోషకాలు, ఫైబర్ చాలా ఎక్కువగా ఉంటాయి. కాబట్టి థైరాయిడ్ వ్యాధిగ్రస్తులు వీలైనంత వరకూ వైట్ రైస్ కు దూరంగా ఉండాలి. ఒకవేళ తినాలనుకుంటే మాత్రం అన్నంలో కూర ఎక్కువగా కలుపుకోవాలి. ఇలా తింటే ప్రొటీన్ ఎక్కువగా అందుతుంది.

## మార్నింగ్ టీ బదులుగా ఇది తాగితే చాలు..

# పొట్ట తగ్గడంతో పాటు మరెన్నో లాభాలు?



చాలామందికి నిద్రలేచిన వెంటనే టీ, కాఫీలు తాగడం అలవాటు. అయితే ఎక్కువ శాతం మంది టీలు ఎక్కువగా తాగుతూ ఉంటారు. అయితే ఉదయాన్నే కాఫీ తాగడం ఆరోగ్యానికి ఏమాత్రం మంచిది కాదు అని వైద్యులు ఎంత చెప్పినా కూడా వినిపించుకోకుండా అలాగే చేస్తూ ఉంటారు. దీనివల్ల క్రమంగా అనేక రకాలు అనారోగ్య సమస్యల బారిన పడుతూ ఉంటారు. అయితే మార్నింగ్ టీ తాగే అలవాటు ఉన్నవారు టీకి బదులుగా ఇప్పుడు మనం తెలుసుకోబోయే ఒక పానీయాన్ని తాగడం వల్ల ఎన్నో రకాల లాభాలను పొందవచ్చు. ఇంతకీ ఆ పానీయం ఏంటో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. వేసవికాలంతో పాటు చాలామంది సీజన్ తో సంబంధం లేకుండా కూల్ డ్రింకులు తాగుతూ ఉంటారు. సందర్భం ఏదైనా కూడా చాలామంది కూల్ డ్రింక్స్ తాగడానికి ఎక్కువగా ఇష్టపడుతూ ఉంటారు. కూల్ డ్రింక్స్ వల్ల ఎన్నో రకాల సమస్యలు వస్తాయన్న విషయం మనందరికీ తెలిసిందే. ఎక్కువగా కూల్ డ్రింక్స్ తాగుతూ ఉంటారో వారు తొందరగా బరువు పెరుగుతారు. వాస్తవానికి కూల్ డ్రింక్స్ లో షుగర్ ఎక్కువగా ఉంటుంది. షుగర్ తో పాటు గ్యాస్ కూడా ఉంటుంది. కాబట్టి వీటిని బదులుగా నిమ్మకాయ చూసిన తీసుకోవడం ఆరోగ్యానికి చాలా మంచిది. నిమ్మకాయలు విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఒక నిమ్మకాయని పూర్తిగా మనం తీసుకుంటే 18.6 విటమిన్ సి మనకు లభిస్తుంది. ఈ నిమ్మకాయ జ్యూస్ తాగడం వల్ల అధిక బరువును తగ్గించుకోవచ్చు. శరీరానికి కావాల్సిన ఎనర్జీ కూడా లభిస్తుంది. కాబట్టి నిత్యం ఉదయాన్నే పరగడుపున నిమ్మరసం తాగితే అధిక బరువుకు చెక్ పెట్టవచ్చు. అలాగే తొందరగా బరువు తగ్గే అవకాశం కూడా ఉంటుంది. ప్రతిరోజు ఉదయాన్నే నీళ్లలో నిమ్మరసాన్ని కలుపుకొని తాగటం అలవాటు చేసుకోవాలీ. ఇలా చేయడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు కలగడంతో పాటు ఎన్నో రకాల సమస్యలకు చెక్ పెట్టవచ్చు.

## చలికాలంలో రోగనిరోధక శక్తి పెరగాలంటే ఇవి తినాల్సిందే..!



చలికాలం రాగానే మనం తినే తిండి నుంచి బట్టల వరకు అన్నీ మారిపోతాయి. ఈ సీజన్‌లో ప్రజలు తరచుగా చలి నుండి తమను తాము రక్షించుకోవడానికి ప్రయత్నిస్తారు. చలికాలం వచ్చిందంటే మార్కెట్‌లో ఎక్కడ చూసినా ఎర్రటి క్యారెట్లే దర్శనమిస్తున్నాయి. బీటా కెరోటిన్ పుష్కలంగా ఉండే క్యారెట్‌లో విటమిన్ ఎ పుష్కలంగా ఉంటుంది. అందుకే ఇది కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడు తుంది. ఇందులో మంచి మొత్తంలో ఫైబర్ కూడా ఉంటుంది. ఇది జీవక్రియ ప్రక్రియను మెరుగుపరుస్తుందిఅయిన ప్పటికీ బలహీనమైన రోగనిరోధక శక్తి కారణంగా సులభంగా వైరల్ ఇన్ఫెక్షన్లకు గురవుతారు. ఈ సీజన్‌లో ఆరోగ్యంగా ఉండటానికి మీరు మీ ఆహారంలో కొన్ని ఆహారాలను చేర్చుకోవడం చాలా ముఖ్యం. ఇది మీ రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయ పడు తుంది. ఈ సీజన్‌లో అలాంటి కూరగాయలు మార్కెట్లో లభిస్తాయి. అవి మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడ తాయి. రూట్ వెజిటేబుల్స్ అంటే వేరు కూరగాయలు రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి మంచి మూలం. ఈ సీజన్‌లో ఇటువంటి అనేక రూ ట్ వెజిటేబుల్స్ అందుబాటులో ఉంటాయి. ఇవి మిమ్మల్ని ఆరోగ్యం గా ఉంచడంలో సహాయపడతాయి. రూట్ వెజిటేబుల్స్ ని మీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా శీతాకాలంలో మిమ్మల్ని మీరు ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. చలికాలం వచ్చిందంటే మార్కెట్‌లో ఎక్కడ చూసినా ఎర్రటి క్యారెట్లే దర్శనమిస్తున్నాయి. బీటా కెరోటిన్ పుష్కలంగా ఉండే క్యారెట్‌లో విటమిన్ ఎ పుష్కలంగా ఉంటుంది. అందుకే ఇది కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడు తుంది. ఇందులో మంచి మొత్తంలో ఫైబర్ కూడా ఉంటుంది. ఇది జీవక్రియ ప్రక్రియను మెరుగుపరుస్తుంది. చలికాలంలో అల్లంను ఆహారంలో చేర్చుకోవడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇందులో ఉండే వివిధ పోషకాలు జీవక్రియను ప్రోత్సహి స్తాయి. జింజెరాల్, షోగోల్ వంటి దాని సమ్మేళనాలు జీర్ణ ఎంజైమ్‌లను ప్రేరేపిస్తాయి. అదనంగా దాని థర్మోజెనిక్ స్వభావం శరీర ఉష్ణోగ్రతను తగ్గిస్తుంది. తద్వారా జీవక్రియ కార్యకలాపాలను పెంచుతుంది.

## కార్పొరేట్ రంగానికి బ్యాంకు రుణాలలో

# 14.9% వృద్ధి.. పెరిగిన టర్మ్ డిపాజిట్ల వాటా

ప్రైవేట్ కార్పొరేట్ రంగానికి బ్యాంకులు ఇచ్చిన రుణాలు సెప్టెంబర్‌లో 14.9 శాతం పెరిగాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) తెలిపింది. బ్యాంకింగ్ కార్యకలాపాలకు సంబంధించిన డేటాను విడుదల చేస్తూ సెంట్రల్ బ్యాంక్ ఈ సమాచారాన్ని ఇచ్చింది. గణాంకాల ప్రకారం.. 6-8 శాతం వడ్డీ రేటుతో టర్మ్ డిపాజిట్ల వాటా మార్చి 2022లో 12.5 శాతంతో పోలిస్తే సెప్టెంబర్ 2023లో 78.6 శాతానికి పెరిగింది. డేటా ప్రకారం.. సెప్టెంబర్ చివరి నాటికి పరిశ్రమలకు బ్యాంకు రుణాలు 25 శాతం ఇచ్చింది. దీంతో పరిశ్రమలకు ఇచ్చే బ్యాంకు రుణాలు సెప్టెంబర్‌లో వార్షిక ప్రాతిపదికన 8.6 శాతం పెరిగాయి. సెప్టెంబర్ 2022లో దీని వృద్ధి రేటు 12.3 శాతంగా ఉంది. సెప్టెంబరులో ప్రైవేట్ కార్పొరేట్ రంగానికి బ్యాంకు రుణాలలో మంచి వృద్ధి నమోదైందని.. అది 14.9 శాతానికి పెరిగిందని ఆర్‌బిఐ తెలిపింది. ఇది త్రైమాసికంలో 11.5 శాతం కాగా, ఏడాది క్రితం 14.7 శాతంగా ఉందని తెలిపింది. బ్యాంకు రుణాల్లో వ్యక్తిగత రుణాల వాటా ఐదేళ్ల క్రితం 22 శాతం నుంచి 30 శాతానికి పెరిగింది. మొత్తం బ్యాంకు రుణాలతో పాటు



వ్యక్తులకు ఇచ్చే రుణాల్లో మహిళా రుణగ్రహీతల వాటా కూడా పెరుగుతోంది. ప్రభుత్వ రంగ బ్యాంకులతో పోలిస్తే ప్రైవేట్ బ్యాంకులు ఇచ్చే రుణాల వృద్ధి వేగంగా కనిపిస్తోంది.. కారణంగా.. అధిక రాబడితో డిపాజిట్ల వైపు ఎక్కువ మొగ్గు చూపుతున్నట్లు చూపిస్తుంది. అధిక రాబడుల కారణంగానే టర్మ్ డిపాజిట్లు పెరిగాయని ఆర్బీఐ పేర్కొంది. మొత్తం డిపాజిట్లలో టర్మ్ డిపాజిట్ల వాటా సెప్టెంబర్ 2023లో సుమారు 60 శాతానికి పెరిగింది. అంతకుముందు మార్చిలో 57 శాతం ఉండేది.

## మారుతీ సుజుకీ జిమ్నీ నుంచి నయా

# ఎడిషన్ లాంచ్.. స్టన్నింగ్ ఫీచర్స్‌తో థండర్..

భారతదేశంలో మారుతీ సుజుకీ కార్లకు ఉన్న క్రేజ్ వేరు. మధ్యతరగతి వారికి అనువైన కార్లను రిలీజ్ చేస్తూ మారుతీ సుజుకీ కంపెనీ ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చింది. అయితే ఇటీవల కాలంలో యువతను కూడా ఆకట్టుకునేలా మారుతీ సుజుకీ నయా కార్లను రిలీజ్ చేస్తుంది. ఈ కార్లల్లో జిమ్నీ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకుంది. ముఖ్యంగా ఫ్రెండ్స్ లాంగ్ ట్రిప్స్‌కు వెళ్లాలనుకునే వాళ్లు ఈ కారును అమితంగా ఇష్టపడుతున్నారు. ఈ నేపథ్యంలో మారుతీ సుజుకీ జిమ్నీ కార్లను అత్యధిక స్థాయిలో అందుబాటులో ఉంచుతుంది. ఈ నేపథ్యంలో జిమ్నీ కారుకు సరసమైన అప్‌డేట్ వెర్షన్‌గా థండర్‌ను లాంచ్ చేసింది. జిమ్నీ థండర్ వెర్షన్ గురించి వివరాలను తెలుసుకుందాం. మారుతీ సుజుకీ జిమ్నీ థండర్ వెర్షన్ ధర రూ. 10.74 లక్షల నుంచి రూ. 14.05 లక్షల వరకూ ఉంటుంది. ఈ కారు ధరను స్టాండర్డ్ జిమ్నీ వెర్షన్‌తో పోలిస్తే రూ. 2 లక్షల తక్కువ ధరకు పొందవచ్చు. ఈ ఎస్‌యూవీ ప్రత్యేక ఎడిషన్ జీటా, ఆల్ఫా వేరియంట్స్‌లో అందుబాటులో ఉంటుంది. ముఖ్యంగా ఈ కారు స్టైలిష్ లుక్‌తో తక్కువ ధరకే అందుబాటులో ఉండడంతో యువతను ఎక్కువగా ఆకట్టుకుంటుందని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. దీంతో




పాటు ఈ కారు పవర్ ట్రెయిన్ ప్రకారం ఎలాంటి మార్పులు లేవు. మారుతీ సుజుకీ థండర్ ఎడిషన్ 1.5 లీటర్, 4 సిలిండర్, కే సిరీస్ ఇంజిన్‌తో అందిస్తుంది. 103 బీహెచ్‌పీ శక్తిని, 134 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ శక్తి 4-స్పీడ్ టార్క్ కన్వెర్టర్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ ఎంపికతో 5 స్పీడ్ మాన్యువల్ గేర్ బాక్స్‌ను ఉపయోగిస్తుంది. మారుతీ సుజుకీ జిమ్నీ ముఖ్యంగా ఆఫ్‌రోడింగ్ సామర్థ్యాలకు ప్రసిద్ధి చెందింది.

## విప్రో కన్స్యూమర్ రూ.250 కోట్ల స్టార్టప్ ఫండ్




బెంగళూరు : విప్రో కన్స్యూమర్ కేర్ వెంచర్స్ స్టార్టప్‌లకు మద్దతును ఇవ్వడానికి మరోమారు ప్రత్యేకంగా ఫండ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. రూ. 250 కోట్లను తమ వెంచర్ ఫండింగ్‌కు అందిస్తున్నట్లు పేర్కొంది. దీంతో భారత్ సహా ఆగేయాసియాలో వినియోగదారుల స్టార్టప్‌లలో పెట్టుబడి పెట్టడం, మద్దతు ఇవ్వనున్నట్లు పేర్కొంది. వినియోగదారుల అవసరాలను తీర్చే లక్ష్యంతో ఏర్పాటయ్యే వినూత్న సంస్థలలో పెట్టుబడి పెట్టనున్నట్లు వెల్లడించింది. మైనారిటీ వాటా విధానాన్ని (25 శాతం వరకు) అవలంబిస్తామని తెలిపింది. అవసరమైన విధంగా స్టార్టప్‌లకు సహాయం, వృద్ధి కోసం తమ వ్యూహాన్ని కొనసాగిస్తామని విప్రో కన్స్యూమర్ కేర్ - వెంచర్స్ మేనేజింగ్ డైరెక్టర్ సమిత్ కేషన్ తెలిపారు. వ్యక్తిగత సంరక్షణ, చర్మ సంరక్షణ, గృహ సంరక్షణ, ఆరోగ్యం, ఆహారం, సువాసనలు, వ్యక్తిగత సంరక్షణ మొదలైన వాటిలో పనిచేసే సంస్థలపై దృష్టి కేంద్రీకరిస్తున్నామన్నారు. ఈ సంస్థను నాలుగు సంవత్సరాల క్రితం రూ. 200 కోట్ల పెట్టుబడితో ప్రారంభించారు. ఇప్పటి వరకు 10 పెట్టుబడులు పెట్టింది.

## కోటక్ గ్లోబల్ సర్వీస్ ఖాతా -ఒక సమగ్ర కరెంట్ ఖాతా

కోటక్ మహీంద్రా బ్యాంక్ సేవా ఎగుమతి రంగం యొక్క ప్రత్యేక బ్యాంకింగ్ అవసరాలను తీర్చడానికి సమగ్ర కరెంట్ ఖాతాగా 'గ్లోబల్ సర్వీస్ అకౌంట్'ని ప్రారంభించినట్లు ఈరోజు ప్రకటించింది. ఈ ప్రతిపాదన అంతర్జాతీయ ఉనికి, క్లయింట్లు, ఉద్యోగులతో కూడిన వ్యాపార సంస్థలు ప్రత్యేక రిలేషన్షిప్ మేనేజర్‌తో ఇతర వాటితో సహా ప్రాధాన్యత కలిగిన కస్టమర్ సేవ, ఫారెక్స్ మార్కెట్‌లు మరియు ట్రెండ్‌లపై అడ్వైజరీ సర్వీసెస్, ట్రేడ్ ఎక్స్‌పర్ట్‌లకు యాక్సెస్, డిజిటల్ సొల్యూషన్స్, సమయానికి జీతాలు, విక్రేత చెల్లింపుల కోసం లెండింగ్ సొల్యూషన్స్ వంటి అనేక రకాల ఉత్పత్తులు, సేవలను యాక్సెస్ చేసేందుకు వీలు కల్పిస్తుంది. 2023 ఆర్థిక సంవత్సరంలో %వి%323 బిలియన్లకు చేరుకొని భారత దేశం లోని మొత్తం ఎగుమతుల్లో 40%కి 26.8% వృద్ధి రేటుతో దోహదం



చేస్తోంది. విభిన్న సేవలను ప్రత్యేకంగాఎంచుకోవాల్సిన అవసరం లేకుండా, ఒకే కరెంట్ ఖాతాలో గ్లోబల్ బిజినెస్‌ల కోసం కీలకమైన బ్యాంకింగ్ ఉత్పత్తులు, సేవలను అందించడం ద్వారా కస్టమర్ అనుభవాన్ని సులభతరం చేయడం కోటక్ లక్ష్యం.

## హోమ్ లోన్ ముందస్తుగా

# చెల్లించడం లాభమా? నష్టమా?



ఈరోజుల్లో ఇల్లు కట్టుకోవాలన్నా.. కొనుక్కోవాలన్నా హోమ్ లోన్ తప్పనిసరి అయ్యింది. సాధారణంగా ఇతర లోన్లతో పోల్చితే దీనిలో వడ్డీ రేటు తక్కువ ఉండటంతో సులభవాయిదాలలో చెల్లించుకునే వెసులుబాటు ఉండటంతో అందరూ వీటిని వినియోగించుకుంటున్నారు. అయితే కొందరూ ఈ లోన్లు ముందస్తుగానే క్లోజ్ చేయడానికి ఇష్టపడుతున్నారు. తద్వారా ఈఎంఐల భారం తగ్గుతుందని భావిస్తున్నారు. వాస్తవానికి హోమ్ లోన్లు ఎక్కువ కాలానికి ఈఎంఐలు పెట్టుకునేందుకు అవకాశం ఇస్తుంది. అయితే మీకు దీని ద్వారా ఈఎంఐల భారం తగ్గినా వడ్డీ చెల్లించేది చాలా ఎక్కువ అవుతుంది. అసలు కన్నా వడ్డీనే ఎక్కువ అయిపోతోంది. దీని బారి నుంచి తప్పించుకునేందుకు అందరూ ప్రీ పేమెంట్ కోసం వెళ్తుంటారు. పైగా ఒకేసారి అప్పు మొత్తం చెల్లించినట్లయితే, మీరు అప్పుల సంకెళ్ల నుంచి విముక్తి పొందే అవకాశం ఉండటంతో దీనిని ఎక్కువ మంది వినియోగించుకుంటారు. ఇది ఆచరణీయమైన ఎంపికే. అయితే, గృహ రుణాన్ని ముందస్తుగా చెల్లించడం వల్ల కలిగే లాభాలు ఎలా ఉన్నా? కొన్ని నష్టాలు కూడా ఉంటాయి. ఈ ఆప్షన్ ఎంచుకునే ముందు వాటి గురించి తెలుసుకుంటే మంచిది. ఈ నేపథ్యంలో హోమ్ లోన్ ప్రీపేమెంట్ వల్ల కలిగే లాభాలు, నష్టాల గురించి సమగ్ర సమాచారం ఇక్కడ అందిస్తున్నాం. చదివేయండి.. హోమ్ లోన్‌ను ప్రీపే చేయడం అంటే, మీరు లోన్ వ్యవధి ముగిసేలోపు (పూర్తిగా లేదా పాక్షికంగా) తిరిగి చెల్లించేయడం. ఇది రుణ భారాన్ని తగ్గిస్తుంది. గణనీయమైన డబ్బు పెట్టుబడి పెట్టినట్లయితే రుణం వ్యవధి తగ్గుతుంది. ముందు చెల్లించడం మంచిదే.. గృహ రుణాల గురించి మాట్లాడేటప్పుడు, ముందుగానే అదనపు చెల్లింపులు చేయడం మంచిదే. ఎందుకంటే ఇది దీర్ఘకాలంలో రుణ భారాన్ని తగ్గిస్తుంది. అదనపు మొత్తం చెల్లింపు రుణ వడ్డీ కంటే ప్రధాన రుణ మొత్తంగా మారుతుంది. సరళంగా చెప్పాలంటే, బాకీ ఉన్న లోన్‌లో తగ్గింపు ఆధారంగా, రాబోయే నెలల్లో వడ్డీ మొత్తం తగ్గించబడుతుంది. అయితే మీరు రుణాన్ని తిరిగే చెల్లించే సమయం కూడా మీకు ప్రయోజనాలు అందించడంలో సాయపడుతుంది. అధిక ప్రయోజనం చేకూరాలంటే ముందస్తు చెల్లింపు సమయం కూడా చాలా ముందే ఉండాలి. వడ్డీ రేటు.. బ్యాంక్ అధిక వడ్డీ రేటును వసూలు చేస్తున్నట్లయితే, మీ హోమ్ లోన్‌ను ముందస్తుగా చెల్లించడం మంచిది. దీంతో బ్యాంకుకు చెల్లించాల్సిన అప్పు కూడా తగ్గుతుంది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**